# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 1 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజచేసిన కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం, మంగళం పల్లి గ్రామం నందు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి మరియు ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ మరియు ముందుగా మంగళంపల్లికి విచ్చేసిన ముక్కా రూపానంద రెడ్డి గారిని, అరవ శ్రీధర్ని శాలువాతో సత్కరించి పూర్ణ కుంభంతో

మిగతా 2లో



## ముఖ్యమంత్రి పర్యటనకు


# పకడ్బందీ ఏర్పాట్లు

**-సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు**

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

వివరాలు 2లో










## ఎన్జీఓ కాలనీలో అక్రమ కట్టడాలు తొలగింపు

**-మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**

**బద్వేల్, మేజర్న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీలో అంతర్భాగమైన గోపవరం మండలం ఎన్జీవో కాలనీలోని ప్రజల ప్రయోజనాల కోసం స్థలాల్లో అక్రమ కట్టడాలను గుర్తించి రెవెన్యూశాఖ పోలీస్ శాఖ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. మీ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, గోపవరం మండల రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి వారు మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలోని గోపవరం మండలం సర్వేనెంబర్ 953, 955 1980 సంవత్సరంలో ఎన్జీవోకాలనీ ఇంటి పట్టాలను మంజూరు చేసామని కాలనీలో రోడ్లు ప్రజా ప్రయోజనాల కోసం కొంత భాగం స్థలాన్నికేటాయించామని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన స్థలాన్ని కొందరు లబ్ధిదారులురెవెన్యూ వారు మంజూరు చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి అక్కడ అక్రమ కట్టడాలు ఏర్పాటు చేశారని మా దృష్టికి రావడంతో అక్రమ నిర్మాణాలు చేపట్టిన స్థలాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా రెవెన్యూ శాఖ వారు ఆ ప్రభుత్వ స్థలాన్ని లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంజూరు చేయలేదని తెలిసింది అన్నారు. రెవెన్యూ శాఖ వారు ఆ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసమే కేటాయించినట్లు గోపవరం మండల రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి తెలిపారు. గతంలో పట్టణంలో అప్పటి రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి పట్టణంలోని ప్రభుత్వ స్థలాలలో దొంగ పట్టాలు సృష్టించి లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న విషయం ఆ అధికారి దృష్టికి రావడంతో రెవెన్యూ అధికారులతో విచారణ చేపట్టి పట్టణంలో ప్రభుత్వ భూములలో దొంగ పట్టాలు సృష్టించే ముఠాను పోలీసుల సహకారంతో ఆదుకోలేదు తీసుకొని కేసులు నమోదు చేసి విచారించగా దొంగ పట్టాల ముఠా గుట్టు రట్టు చేశారు .వారి తయారుచేసిన నకిలీ పట్టాలలో ఎన్జీవో కాలనీకి సంబంధించిన రోడ్లు అదేవిధంగా ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించినస్థలానికి సంబంధించి దొంగ పట్టాలు చేయించి ఉన్నామని వారు తెలపడంతో ఎఫ్ఐఆర్లో స్థలానికి సంబంధించి కేసునమోదు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం మున్సిపాలిటీ కమిషనర్గా విధులు చేపట్టిన నరసింహారెడ్డి మున్సిపాలిటీలో ఎక్కడైనా ప్రభుత్వము కాలనీలకు

మిగతా 2లో

## జగన్ రెడ్డి దొంగ నాటకాలు

# ప్రజలు నమ్మరు

**-విద్యార్థులే మీరు చేసిన మోసాలకు గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో బుద్ధి చెప్పారు,,,**

**-ఎవరు ఏం చేశారో విద్యార్థి లోకానికి తెలుసు,,,**

**-మీ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు దొంగనాటకాలా?**

**-టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** జగన్ రెడ్డి విద్యార్థులను అడ్డం పెట్టుకొని ఫీజుల పేరుతో దొంగ నాటకాలు ఆడితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మీ దొంగ నాటకాలు నచ్చకే 11 సీట్లు ఇచ్చి వైసిపి క్రికెట్ టీంను ప్రజలు చిదరించు కున్న ఇంకా బుద్ధి రాలేదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ విమర్శలు గుప్పించారు. శు క్రవారం టిడిపి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫీజుల పేర్లతో ఫిబ్రవరి 5న ఫీజుపోరు అని దొంగ ఉద్యమాలను ప్రజలు నమ్మరని, ఎవరు ఏం చేశారో విద్యార్థి లోకానికి తెలుసని, అందుకే వైసిపి అధికారంలో ఉండగానే

మిగతా 2లో





## వాసవి మాత అమ్మవారిని దర్శించుకున్న చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం నందు అమ్మవారి శాల దేవస్థానం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరై శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం లో అమ్మవారిని దర్శించుకుని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ మర్యాదలతో మంగళ వాయిద్యాల మధ్య చమర్తి జగన్మోహన్ రాజుకి ఆలయ నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంథ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు తుమ్మలపెంట ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పప్పిశెట్టి సుబ్రహ్మణ్యం,ఆదూరు లక్ష,కర్న టం సుబ్రహ్మణ్యం,సని శెట్టి నరసింహ,సనిశెట్టి చలపతి, వాకాటి గోపాల్, మేడ ముని బాలకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు తుమ్మలపెంట రాము,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్,మాజీ మండల అధ్యక్షులు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ యువ నాయకులు తేజాల ఆనంద్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలీస్ శివకుమార్, తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశు రాం నాయుడు,శంకర్ రాజు,రమణ రాజు,తదితరులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం సభ జయప్రదం చేయండి




**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ప్రతి ప్రతి ఒక్కరూ సీఎం చంద్రబాబు నాయుడు సభ జయప్రదం చేయవలసిందిగా మండల యువ నాయకుడు మదన్మోహన్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లెలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సంబేపల్లి మండలంలో జరగనున్న సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఇల్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాల్గొంటున్నారు కావున ప్రతి ఒక్కరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలి

### -చైర్మన్ శరత్ కుమార్ రాజు తల్లిదండ్రులకు పిలుపు

**రాజంపేట మేజర్ న్యూస్:** విద్యార్థులను విద్యతోపాటు క్రీడల పట్ల ప్రతి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా రాజపేట మండలం శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాలలో శుక్రవారం 2024-25 సంబంధించిన శాన్వి సంగ్రామం క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు కూడా విద్యార్థి ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతాయని వివరించారు. చివరగా టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వై.సుబ్రహ్మణ్యం రాజు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకట నరసయ్య, శాన్వి పాఠశాల ప్రిన్సిపల్ విజయనిర్మల డైరెక్టర్ కొండూరు భరత్ కుమార్ రాజు మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రాజు, వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ పీఈటీలు సురేష్,ఆనంద్ , జవ్వాజి మోహన్ , ఉద్దండం ప్రభాకర్ లతోపాటు శాన్వి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీఈటీలు ఎం ఈశ్వర నాయక్ ,ఎన్ సరిత, బి.పెంచలమ్మ బి. నాగరాజు, ఎం రమేష్ జి . ఆనందమ్మ, ఎస్ సుధాకర్ ఎన్వి రమణ లు నందలూరు మండలం నల్ల తిమ్మాయపల్లె ప్రభుత్వ పాఠశాల, ఆకేపాడు ప్రభుత్వ పాఠశాల రాజంపేట ఉర్దూ పాఠశాల, మన్నూరు ప్రభుత్వ పాఠశాల, రాజంపేట బాలికల ఉన్నత పాఠశాల, షిరిడి సాయి పాఠశాల, బివియన్ పాఠశాలల నుంచి శాన్వి



సంగ్రామం పోటీలకు హాజరైన క్రీడాకారులకు కోకో ,కబడ్డీ ,వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు.

## జగన్ రెడ్డి దొంగ నాటకాలు ప్రజలు నమ్మరు

**(మొదటి పేజీ తరువాయి)**గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో వైసిపి ఘోర ఓటమిని చవిచూసిందని, అయినా బుద్ధి రాలేదని, ఇప్పుడు ఫీజుల పేరుతో తమ అవినీతి ఆక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కొత్త నాటకాలు మొదలు పెట్టారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం లో 2000 కోట్లు బకాయిలు పెండింగ్ లో పెట్టి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలు నాశనం చేశాడని, ఫీజు పోరు పేరుతో జగన్ రెడ్డి ధర్నాకు పిలుపునివ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో 16 లక్షల మంది విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇస్తే గత వైసిపి ప్రభుత్వం లో విడతలవారీగా తొమ్మిది లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడంతో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలకే 788 కోట్లు విడుదల చేసి 10 లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కే దక్కుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఉనికిని చాటుకోవడానికి ఫీజు పోరుపేరుతో రోడ్డుపైకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఫీజు పోరు పేరుతో రోడ్డుపై కొచ్చి దొంగ నాటకాలు ఆడితే జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులు తరిమి కొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలీ శివకుమార్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, శివ ప్రసాద్, మోబినిస్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**(మొదటి పేజీ తరువాయి)**స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు,మంగళంపల్లి గ్రామంలో సుమారు 15 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపిన ముక్కా రూపానంద రెడ్డి గారు మరియు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ప్రజా పాలన ఎలా ఉంటుందో చేసి చూపుతాం అని తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మాదిరిగా ఏదో మాటలు చెప్పి, కాలయాపన చేసే ప్రభుత్వం కాదు మా కూటమి ప్రభుత్వం మాది చేతల ప్రభుత్వం అని తెలిపిన కూడా చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గారు మరియు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్. ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నట్టు ప్రజలకు తెలిపిన ఇంచార్జ్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి ప్రభుత్వం



నాయకులు, గ్రామ ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్జీవో కాలనీలో అక్రమ కట్టడాలు తొలగింపు

**(మొదటి పేజీ తరువాయి)** సంబంధించి రోడ్లు గాని అదేవిధంగా ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాల పై దృష్టి సారించారు. అందులో భాగంగా ఎన్జీవో కాలనీలో 100 అడుగుల రోడ్లను అదేవిధంగా ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాన్ని కొంతమంది లబ్ధిదారులు నకిలీ పట్టాలను సృష్టించి అక్రమంగా రెవెన్యూ అధికారుల ఆదేశాలు లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో గోపవరం మండలం ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పోలీస్ సిబ్బంది సహకారంతో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన కట్టడాలను తొలగించారు. అక్కడ ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ లు తగు జాగ్రత్తలు తీసుకొని దగ్గరుండి అక్రమ కట్ట డాలు తొలగించారు. మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి చొరవ తీసుకొని మున్సిపాలిటీ పరిధిలో రహదారులు ప్రజా ప్రయోజనాల కోసం ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టి ఉంటే వెంటనే తొలగించాలని పలువురు స్థానికులు కోరుకుంటున్నాను. అక్రమ నిర్మాణాలు తొలగించడం వల్ల ప్రజలు రెవెన్యూ శాఖకి మున్సిపల్ సిబ్బందికి పోలీసు వారికి అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబేపల్లి మండలంలో పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా ఉండాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం సంబేపల్లి మండలంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, భోజన వసతులు, ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ తదితర పనులను మంత్రివర్యులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ఫిబ్రవరి 1వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి హెలిపాడ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా సందేపల్లి మండలంలో ఆవిష్కరించే ఎన్టీఆర్ విగ్రహాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే విఐపి లకు అధికారులకు, తదితరులకు భోజన వసతులు గురించి పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ దిగినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి



ఒక్కరు సమన్వయంతో పనిచేసి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలున్న వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.

## గంగమ్మ తల్లి జాతర కోసం పారాట ఉత్సవము

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి కి జరిగె జాతర ముందు ప్రతి ఏటా




పుష్యమాసంలో వచ్చే చొల్లంగి అమావాస్య తరవాత వచ్చే పాడ్యమి తిథి రోజున అనగా ప్రతి ఏడాది మాఘమాసం బహుళ అమావాస్య కంటే ఒక నెల ముందుగా జాతర జరుగుటకు ఒక నెల ముందు యాదవ పూజారులు నివాసం ఉంటున్న గొల్లపల్లిలో ఉండే దేవర ఇంటి నుంచి అప్పటివరకు కట్టడి చేసిన అమ్మవారి ప్రతిరూపాలైన విగ్రహాల కు పూజా కైంకర్యాలు జరిపి అమ్మవారి యొక్క వేయి కనుల చీర ,జాకెట్ , కళ్ళు, కోరలు ,అమ్మవారి చిత్ర కన్ను, అనగా మూడవ కన్ను అమ్మవారి చీర లో జాగ్రత్తగా భద్రపరిచి దివిటిలతో మేళ తాళాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు

## ప్రకటన

అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరాంచెరువు గ్రామం కుమ్మరపల్లిలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంను దేవాదాయచట్టం **30/87** ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన **7**రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్టీసీకి డ్రైవర్ డి.లక్ష్మీపతి అందించిన సేవలు అమూల్యమైనవి

– అసిస్టెంట్ మేనేజర్ గీత కితాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ మదనపల్లి రెండవ డిపో డ్రైవర్ డి.ఎల్.పతి (దుర్గం లక్ష్మీపతి) సేవలు అమూల్యమైనవని టూడి పోలో అసిస్టెంట్ మేనేజర్ గీత కితాబునిచ్చారు.శుక్రవారం లక్ష్మీపతి పదవి విరమణ,సన్మానోత్సవ కార్యక్రమం డిపో కార్యాలయం నందు అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ మేనేజర్ గీతతో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ వి.ఝాన్సీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చడంలో,సుఖమయ ప్రయాణం అందించడంలో లక్ష్మీపతి కృషి ఎంతో ఉందన్నారు.జాగ్రత్త,నిబద్ధతతో విధులు నిర్వహించడంలో ఆయనకు సాటి లేరని కొనియాడారు.ఏపీఎస్ఆర్టీసీకి విశేష సేవలు అందించిన లక్ష్మీపతి శేషజీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం లక్ష్మీపతి మాట్లాడుతూ తనకు ఘనంగా వీడ్కోలు పలికిన తోటి ఉద్యోగులు,ఆర్టీసీ యూనియన్ నాయకులు,కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.అనంతరం డ్రైవర్ లక్ష్మీపతి ఆయన సతీమణి లక్ష్మీదేవిలను పూలమాలలు,శాలువులతో ఘనంగా సన్మానించారు.

# సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ 45 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం

– డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి రెండు అంతర్జాతీయస్థాయి అవార్డులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సౌత్ ఇండియాలోనే లయన్స్ క్లబ్ ఐ హాస్పెటల్ కు ప్రత్యేక గుర్తింపు దక్కించుకొంది.ప్రజలకు సేవా కార్యక్రమాలను అందించడం కోసం లయన్స్ క్లబ్ 45 ఏళ్ళ క్రితం ఆవిర్భవించి తన ప్రయాణం నిర్విఘ్నంగా కొనసాగిస్తోంది.ఇందులో భాగంగా గురువారం రాత్రి మదనపల్లిలో లయన్స్ క్లబ్ ఆవిర్భావ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.అంతకుముందు ఉదయం నుంచి సాయంత్రం వరకు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్ర హెచ్ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటన జరిగింది. ఇందులో భాగంగా జోన్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కలసి ఇందులో భాగంగా కలకడ, పీలేరు, సదుం క్లబ్స్ పనితీరు,అవి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు పరిశీలించడం జరిగింది. అనంతరం స్థానిక అక్షయ హెూటల్ నందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నివేదిక ఆధ్వర్యంలో ప్రారంభమైన మదనపల్లి లయన్స్ క్లబ్ 45వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా 32 మందితో ప్రారం భమైన మదనపల్లి లయన్స్ క్లబ్ సేవలు దశల వారీగా విస్తరిస్తూ నేడు 62 మంది సభ్యులతో సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకొంది. అదేక్రమంలో 2009లో లయన్స్ క్లబ్ లో అదనంగా ఐ హాస్పిటల్‌ను ప్రారంభిం చారు.అప్పటి నుండి ఇప్పటివరకువేలాదిమందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేసి కంటి వెలుగులు ప్రసాదించిన ఘనతను సొంతం చేసుకొని దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేక స్థానంలో నిలిచింది.ఈ నేపథ్యంలో మదనపల్లి మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా, ప్రస్తుతం లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మనుగా కొనసాగిస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి రెండు ఇంటర్నేషనల్ అవార్డులను డిస్టిక్ గవర్నర్ చేతులు మీదుగా అందుకొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ మదనపల్లి మరియు పరిసర ప్రాంతాల్లో పేద ప్రజలు దృష్టి లోపాలతో ఇబ్బంది పడకుండా కంటి వెలుగులు అందించి వారి కుటుంబాల్లో చీకట్లు ప్రారద్రోలే ఉద్దేశ్యంతోనే ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ అశ్వర్థ నారాయణ్ స్వామి, రెండవ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ ప్రతాప్ యాదవ్,డిస్ట్రిక్ట్ కాబినెట్ సెక్రటరీ సుధామన్ రెడ్డి,ఏడిసియస్ గౌతమ్ రెడ్డి,సంజీవ రెడ్డి,రాజేంద్ర ప్రసాద్,రీజియన్ ఛైర్‌పర్సన్‌మనోజ్‌కుమార్ రెడ్డి,లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్‌భాస్కర్‌నాయుడు,లయన్స్‌సర్వీస్‌ట్రస్ట్ సెక్రటరీ కె.యస్.యస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

– పెద్దఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య కుల బాంధవులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకు న్నారు.ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్యవైశ్యులు ప్రతి ఇంటి నుంచి ఉదయం 6 గంటలకు కళశములు తీసుకొని మదనపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓంప్రకాష్ ఆధ్వర్యంలో సామూహికంగా ఊరేగింపుతో 7 గంటలకు కన్యకలు,దంపతులచే శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానము నుండి గంగను తీసుకొని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకున్నారు.అనంతరం వైశ్యపతాక ఆవిష్కరణ,అమరజీవుల ఆత్మశాంతికి సామూహిక ప్రార్థన,ఆర్యవైశ్యుల కుల దేవత శ్రీవాసవీ దేవి కలశ పూజ,శ్రీ వాసవీ అమ్మవారికి పంచామృతాభిషేకము విశేష అలంకారము, హెూమము నందు దంప తులచే గోత్రనామాల వారిగా ఎర్ర గంధపు, ఆడ, మగ చెక్క బొమ్మలను ఆహుతి,పూర్ణాహుతి,మహా మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగము తదితర కార్యక్ర మాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. అదేస్ఫూర్తితో ఈ ఏడాది బ్రహ్మాండంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ఆర్యవైశ్యులు అభివృద్ధి పథంలో నడవాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుల బాంధవులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోమలలో రేపు జనసేన పార్టీ భారీ బహిరంగ సభ

– జయప్రదం చేయాలని శ్రీరామ రామాంజనేయులు పిలుపు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 2వ తేదీ అనగా ఆదివారం జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గం,సోమల జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నందు జనసేన భారీ బహిరంగ సభ జరుగుతుందని మదనపల్లి జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.శుక్రవారం పుంగ నూరులో జరిగిన జనసేన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్యఅతిథులుగా జనసేన పిఏసి సభ్యులు,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు,టిట్కో చైర్మన్ అజయ్ కుమార్, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగాహాజరవుతున్నారన్నారు.రాష్ట్రంలోఉమ్మడిప్రభుత్వం ఏర్పాట య్యాక ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరుగుతున్న మొట్టమొదటి బహిరంగ సభఇదని,కావునమదనపల్లినియోజకవర్గంలోనిజనసైనికులు,వీర మహి ళలుఅధికసంఖ్యలోతరలివచ్చిజయప్రదంచేయాలనిఆయన పిలుపునిచ్చారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

– గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, డీఆర్డీఏ సీడాప్, గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ సంస్థల ఆధ్వర్యంలో రైల్వేకోడూరు గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయం నందు ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ ఆఫీసర్ బి. పెంచలయ్య మాట్లాడుతూ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు చూపిస్తున్నామని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగిం చుకోవాలన్నారు. ప్రతినెలా రైల్వే కోడూరులో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని నిరుద్యోగ యువత వారి వివరాలను డాక్టర్ గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే ఉద్యోగ అవకాశాలుతెలుపుతామనిట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి తెలిపారు. ఈ రోజు జాబ్ మేళా కు 45 మంది హాజరు కాగా 28 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో రాజంపేట ఎల్ఐసి బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కె.జగదీశ్వర్ రెడ్డి, ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్ టి. ఎల్. చెన్ను హరికృష్ణ, క్రెడిట్ యాక్సిస్ కంపెనీ బ్రాంచ్ డి.యం. ఎం.ప్రసాద్, ట్రస్ట్ కో ఆర్డినేటర్లు లోకేష్ , పల్లవి నిరుద్యోగ యువత పాల్గొన్నారు.




# పాత బజారు రోడ్లకు మహర్దశ

**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజార్ కు వెళ్లే రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా ఇరుకు రోడ్లుగా ఉన్నవిషయంవిధితమే. ఈ నేపథ్యంలో ఉమ్మడి పార్టీకి చెందిన నాయకులు సమస్యనుఅధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా ఎట్టకేలకు శుక్రవారం పంచాయతీ ఈవోప్రసాద్‌రావుఅధ్యక్షతనరోడ్డుకు మరమ్మతులను చేపట్టారు. ముఖ్యంగా కొన్నిసంవత్సరాలుగాపాతబజారుకువెళ్లేవాహనాలుకానీ,ద్విచక్ర వాహనాలు గాని వెళ్లాలంటే ఇరుక రోడ్డుతో నానా అవస్థలు పడుతున్న సందర్భంలో శుక్రవారం ఇరుకు రోడ్లను వెడల్పు చేసి పూర్తిస్థాయిలో వాహనదారులకు సౌలభ్యంగా ఈ రోడ్డును నిర్మిస్తున్నట్లు ఈవో ప్రసాద్ రావు తెలిపారు.




# వ్యవసాయమే కాకుండా ఆక్వా అభివృద్ధి కూటమి లక్ష్యం

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం కోటపాడు లోని సోమశిల వెనుక జలాల స్టాకింగ్ పాయింట్ నందు మత్స్య శాఖ అధికారులు పి .ఎం .ఎం. వై. కింద సీడ్ స్టార్టింగ్ రెండు లక్షల చేప పిల్లలను నీటిలో వదలడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట తహశీల్దార్ వెంకట రమణమ్మ, మత్స్యశాఖ అధికారులు, మండల కూటమి నాయకులు హాజరయ్యారు. ముం దుగా వారికి గ్రామస్తులు పుష్పగుచ్చములతో ఆహ్వానం పలికారు. అనంతరం అధికారులు ,నాయకులు స్టాకింగ్ పాయింట్ వెనుక జలాలలో రెండు లక్షల వదలడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నది పరివాహక ప్రాంతాల్లో నివసించే మత్స్యకారుల ప్రయోజనాల దృష్ట్యా ఈ బృహత్తర కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించడం ఎంతో శుభదాయక మన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయంతో పాటు ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడం అందుకు నడుం బిగించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ వెనక జనాల నీరు కళకళలా డుతున్నాయన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వము ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తుందని పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందని ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దుతాడని తెలిపారు. ప్రభుత్వాధికారులు అందుకు అనుగుణంగా చిత్త శుద్ధితో బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు ఎఫ్డిఓ కిరణ్ కుమార్, ప్రసన్న క్రాంతి ,ఆర్ ఐ భాస్కర్ రెడ్డి, రీ సర్వే డి.టి.స్వరూప, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల .నరసింహారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లె. బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, మీనుగ.వెంకటరమణ, మత్స్యశాఖ సొసైటీ నాయకులు గుడి .వెంకటరమణ, అద్దాల చెన్నయ్య, కుడుమునూరు గ్రామస్తులు ఉన్నారు.



# అభివృద్ధి ప్రభుత్వం మాది కక్ష సాధింపు ప్రభుత్వం మీది



– కూడా చైర్మన్ ముక్క రూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లిలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కక్ష సాదింపు ప్రభుత్వం కాదని మా అజెండా అభివృద్ధి మాత్రమేనని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానందరెడ్డి సూచించారు గురువారం ముక్కు వారి పల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా మేము ఎవరిని వ్యక్తిగతంగా బెదిరించడం కానీ కేసులు కానీ పెట్టిన దాఖలాలు లేవని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా మా సీఎం చంద్రబాబు నాయుడు చట్టం ప్రకారం తమ పనులు తమ చట్టం చేసుకుంటూ పోతుందన్నారు ఎప్పుడైనా గతంలో వైసిపి ప్రభుత్వం నాయకులు తప్పుడు కేసులు పెట్టి అన్ని విధాల టిడిపి నాయకులను ఇబ్బందులకు గురి చేసిన దాఖలాలు ఉన్నాయని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తప్పు చేసిన వారిని ప్రభుత్వం శిక్షిస్తుంది తప్ప అమాయకులను ఎటువంటి తప్పు చేయని వారిని శిక్షించడం లేదని ఆయన అన్నారు గతంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు విచ్చలవిడిగా కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకుని వేల ఎకరాలు ప్రభుత్వ బంజరు భూమి ఆక్రమించి వ్యవసాయ భూములుగా చేసుకున్నారే తప్ప అందువల్ల తప్పు చేసినందువలన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వాటి గురించి వైసిపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన విమర్శించారు అంతేకాకుండా తప్పు చేసిన వారిని ఎంతటి వారినైనా శిక్షించడం ఏ ప్రభుత్వంలో అయినా చట్టం తన పని తను చేసుకుంటూ పోతుందని దానిపైన రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదన్నారు 8 నెలలు కావస్తున్న మేము ఇంతవరకు ఎవరిపైన తప్పుడు కేసులు పెట్టడం కానీ ఎవరిని ఉద్దేశి పూర్వకంగా విమర్శించడం కానీ మేము లేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో 50 కోట్లతో రైల్వేకోడూరు నియోజకవర్గ రోడ్ డెవలప్మెంట్ పనులు చేస్తున్నామన్నారు మా అజెండా మా ప్రభుత్వం చెబుతుంది ప్రజాభివృద్ధి ద్యేయంగా పనిచేయడం రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్ది ప్రజా సంక్షేమాన్ని రైతు సంక్షేమానికి పెద్దపేట వేసి ప్రజారంజక పాలన అందించడమే మా ప్రభుత్వ అదేమన్నారు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు లోకేష్ పలువురు మంత్రులు కూడా రాష్ట్ర అభివృద్ధి దేంగా పనిచేస్తున్నారన్నారు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతిరోజు సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మిట్స్ కళాశాలకు ప్రతిష్టాత్మక నాలుగు నక్షత్రాల గుర్తింపు

– కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ద్వారా క్యాంపస్‌లో ఇన్నోవేషన్ మరియు వ్యవస్థాపకతను పెంపొందించడంలోఅత్యుత్తమకృషి చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన విద్యా మంత్రిత్వశాఖ వారు కళాశాలకు అత్యుత్తమ 4 స్టార్ రేటింగ్ (5కు గాను)ను అందజేసి ఘనత సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ అన్నారు.భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలోని ఇన్నోవేషన్ సెల్ మార్గదర్శకత్వంలో స్థాపించబడిన కళాశాలలోని (ఐఐసీ) సెల్, విద్యార్థులు అధ్యాపకులలోఇన్నోవేషన్,పరిశోధన స్టార్టప్‌ల సంస్కృతిని ప్రోత్సహించ డానికి, వర్క్‌షాప్‌లు, భావజాల పోటీలు,వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమాలు మరియు స్టార్టప్ మెంటర్‌షిప్ సెషన్‌ల ద్వారా,మిట్స్ వర్ధమాన ఆవిష్కర్తలు విద్యార్థుల ఆలోచనలను ఆచరణీయ పరిష్కారాలుగా అభివృద్ధి చేయడానికి మరియు అమలు చేయడానికి ఒక మంచి పర్యావరణ వ్యవస్థను అందించినందుకుగాను ఈ గుర్తింపు లభించిందన్నారు.ఈ గుర్తింపు ద్వారా సృజనాత్మకత,సాంకేతిక పురోగతి మరియు పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను పెంపొందించడంలో ఇనిస్టిట్యూట్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.ఇదివిద్యార్థులుభవిష్యత్తు వ్యవస్థాపకులుసమస్యపరిష్కారాలుగామారడానికి ప్రతిభింబిస్తుందన్నారు.పరిశ్రమలు,స్టార్టప్‌లు పరిశోధనా సంస్థలతో సహకరించడం ద్వారా ఆవిష్కరణ రంగాన్ని బలోపేతం చేయడంలో తమ కళాశాల ముఖ్యమైన పాత్ర పోషిస్తూనే ఉందని,సామాజిక మరియు ఆర్థిక వృద్ధికి దోహదపడే విప్లవాత్మక ఆలోచనలనుఅభివృద్ధిచేయడంలోయువ మనస్సులకు మద్దతు ఇవ్వడానికి ఐఐసీ కృషిచేస్తుందన్నారు.ఈగుర్తింపునకుదోహదపడిన అధ్యాపకులకు విద్యార్థులకు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లలు అభినందనలు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ హెూమ, అభిషేకాలు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో శుక్రవారం ఆత్మార్పణ దినం సందర్భంగా మండల పురోహితులు, శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఆస్థాన పురోహితులు ఏలేశ్వరం .గురు స్వామి శర్మ, అదనపు అర్చకులు ఏలేశ్వరం .బాల గురునాథ శర్మ (బాలు స్వామి), రామావజ్జుల. శ్రీకాంత్ శర్మ ఉదయం ఉభయ దారుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని అలంకరించడం జరిగింది. అనంతరము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ హెూమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను తిలకించేందుకు ఆర్యవైశ్యులు ఆల యానికి తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హెూమం అనంతరం అర్చకులు అమ్మవారికి మహా నివేదన, మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు . సాయంకాలం వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అష్టోత్తర, సహస్రనామావళి, కుంకుమార్చన మహా నివేదన, నక్షత్ర హారతులు,మంగళహారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. ఆర్యవైశ్యులే కాకుండా మండలానికి చెందినప్రజలందరూఅమ్మవారిశాలకువచ్చిఅర్చకులు అమ్మవారికినిర్వహించేపూజాకార్యక్రమాల్లోపాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది ఆత్మార్పణ దినాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరిశీలకులుగా నియమితులైన చైర్మన్ కె కె చౌదరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి , టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశానుసారం ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరిని నియమించడం జరిగింది. చైర్మన్ కె కెచౌదరిమాట్లాడుతూనాపైన నమ్మకంతో అధిష్టానం ఇచ్చిన బాధ్యతను పెదకూరపాడు నియోజకవర్గంలోనిఎమ్మెల్యే,నియోజకవర్గముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి యువకులైన పట్టభద్రులలో చైతన్యం తీసుకువచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారికి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తానని, అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కష్టపడి పని చేస్తానని తెలియజేశారు.



# వీపిఆర్ కండ్రికలో రైతులకు ఉద్యాన ప్రదర్శనపై అవగాహన



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని విపిఆర్ కండ్రికలో రామాలయం నందు ఉద్యాన ప్రదర్శన అలాగే రైతు సదస్సును నిర్వహించడం జరిగిందని సంబంధిత ఉధ్యాన శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి కెఎం యువరాజు అసోసియేట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సందీప్ నాయక్, వై మోహన్,జై ప్రకాష్ వర్మ, డాక్టర్ రంజిత్, ఎస్ ప్రీతి తదితరులు హాజరై రైతులకు పంటలకు వచ్చే చీడ పీడల పట్ల అవగాహనను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన కళాశాలలో నాలుగ వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం ద్వారా డాక్టర్లు మాట్లాడుతూ పండ్ల మొక్కలలో ముఖ్యంగా నిమ్మ అరటి బొప్పాయి దోస వలన వచ్చే ఆదాయం అలాగే నిలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీ పి ఆర్ కండ్రిక మాజీ సర్పంచ్ పుష్పలత, ఆదర్శ రైతులు పకృతి వ్యవసాయం సిబ్బంది మండల గ్రామ రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని రైతులకు సూచనలను సలహాలను అందించారు

# రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని పాత బజారుకు వెళ్లే రహదారిలో చర్చి దగ్గర అక్రమ కట్టడాలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని స్థానికులు చెప్పడంతో టిడిపి యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి అక్కడికి చేరుకొని అక్కడ కొంతమందిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే అక్కడ ఉన్న షాపులను తొలగించి రోడ్డు విస్తరణ చేయడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనా సమస్య ఉన్నదని మాకు తెలియజేస్తే దానికి పరిష్కారం కూడా చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు పంచాయతీ మాజీ సర్పంచ్ హేమరాజ్, టిడిపి యువ నాయకుడు కొప్పరపు అరవింద్, శంకర మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# పిడుగుపాటుకు గురై మృతి చెందిన వారికి అండగా నిలిచిన మంత్రి

**సంబేపల్లి: మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలం, సోమవారం గ్రామానికి చెందిన శెట్టిపల్లి శంకరమ్మ శెట్టిపల్లి మల్లేశ్వరి గతంలో పిడుగుపాటుకు గురై మృతి చెందడం జరిగింది అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు ఇరువురికి 8 లక్షల రూపాయలును ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగింది ఆ చెక్కులను బాధిత కుటుంబాలకు శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున ఎనిమిది లక్షల రూపాయల చెక్కులను మృతి చెందిన మహిళల భర్తలకు అందజేశారు వారు కుటుంబాలకు పిల్లల చదువులకోసంఎప్పుడుఏఅవసరంవచ్చినమండిపల్లినాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వారికి అండగా నిలుస్తామని బరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంబేపల్లి మండల టీడీపీ నాయకులు మడితాటి రవీంద్రా రెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డి మరియు శెట్టిపల్లి టీడీపీ నాయకులు మల్లు విష్ణువర్ధన్ రెడ్డి టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వాసవి మాత ఆత్మార్పణ హోమగుండం ప్రారంబించారు. అనంతరం అమ్మవారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మేడం దినేష్ కుమార్,, వాసవి క్లబ్ సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్త, క్లబ్ సభ్యులు,వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

# సిఈఓ ఆకస్మిక తనిఖీ



చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు మండల పరిషత్తు కార్యాలయమును సీఈఓ ఓబుళమ్మ శుక్రవారం ఆకస్మికం తనిఖీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం లోనిపలు రికార్డుల తనిఖీ చేసి, అన్ని శాఖల అధికారులతో మండలములో జరిగే అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో డిప్యూటీ సీఈఓ మైథిలి, ఎంపీడీఓ వీర కిషోర్, మండల విద్యాశాఖాధికారి రవి శంకర్, ఏఈఈ ఆర్డబ్ల్యూఎస్ మహమ్మద్ గౌస్ , ఏఈపి ఆర్‌వర్మ, ఏపివో జగదీశ్వర్ రెడ్డి, ఫాల్గొన్నారు.

# పొలతల క్షేత్రంలో బహిరంగ వేలము



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: కడప జిల్లా పెండ్లిమర్రి మండలం గంగనపల్లి గ్రామం పొలతల క్షేత్రంలోని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు శుక్రవారము 01.02.2025 నుండి 31.01.2026 వరకు (ఒక సంవత్సరము కాలము పాటు) తలనీలాలు సేకరించు హక్కునకు (4వ సారి) ఇ-టెండర్ కం షీల్డ్ కొటేషన్ కం బహిరంగ వేలము నిర్వహించడము జరిగింది. ఈ వేలము పాట నందు ఒంగోలు జిల్లా అద్దంకి పట్టణమునకు చెందిన సుబ్బరాయుడు హెచ్చు పాటదారుడుగా 51 లక్ష 25000 లకు హెచ్చుపాట దారుడుగా పాడుకొన్నారు. ఈ బహిరంగ వేలంలో దేవస్థానం ఈవో ఎం కృష్ణ నాయక్ గారు , కడప డివిజన్ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శివయ్య, సిరిగిరెడ్డి రాజారెడ్డి, టిడిపి నాయకులు, పోలీసు సిబ్బంది ,దేవస్థాన సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో భక్తి శ్రద్ధలతో వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం



వేంపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని 120 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు.ఇందులో భాగంగా ఆలయంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయాన్నే శ్రీ వాసవి మాతకు పంచామృతాభిషేకం,కుంకుమార్చన,మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు.వేద మంత్రోచ్ఛ రణతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాయవరం సురేంద్ర దంపతులు చండీహోమము నిర్వహించారు.ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో 15మంది కన్యక లకు మహిళలకు మంగళ స్నానాలు చేయించి తాంబూలాలూ అందజేశారు.అనంతరం వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఒడిబియ్యం పెట్టారు. మహిళలు అగ్నిగుం డంలో గుండ ప్రవేశం చేసి తమ భక్తిని చాటుకున్నారు.ఇందులో భా గంగా ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. అనం తరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, కామిశెట్టి ప్రవీణ్,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరిక్రిష్ణ,అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్,మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణమండపం,అవోపా,అవోపా మహిళా విభాగ్ కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిఇఓను కలిసిన జడ్పిటిసి, వైస్ ఎంపీపీ



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ ను పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ , మండల వైస్ ఎంపీపీ సీఎం భాష మరియు రంగసముద్రం వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# ఈడిగ కులానికి మద్యం షాపు కేటాయింపు

## ఎక్సైజ్ సిఐ సీతారామరెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-26 ఎక్సైజ్ పాలసీలో భాగంగా గీత కులాలకు కేటాయించిన 10 శాతం మద్యం షాపులలో భాగంగా బద్వేల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బద్వేల్ మున్సిపాలిటీకి ఒక మద్యం షాపును కేటాయించినట్లు బద్వేల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి తెలిపారు. ఈ మద్యం షాపు గీత కులాల్లోని ఉపకులమైన ఈడిగ కులానికి కేటాయించినట్లు ఆయన తెలిపారు. కడప జిల్లాలోని ఈడిగ కులానికి చెందిన వ్యక్తులు ఈనెల 5వ తేదీ ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దీనికి 2లక్షల రూపాయలు నాన్ రీఫండబుల్ అప్లికేషన్ ఫీజు చెల్లించాలని మరియు లైసెన్స్ ఫీజు సాధారణ షాపుల కన్నా 50% మాత్రమే ఉంటుందని తెలిపారు. వివరాల కొరకు బద్వేల్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పలు

## సిఐ మోహన్



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని హోటల్స్, లాడ్జీ మరియు డాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని సిఐ మోహన్ డాభా, హోటల్స్ మరియు లాడ్జీల యజమానులను హెచ్చరించారు. శుక్రవారం నాడు వారిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి, లాడ్జీలల్లో పేకాట , గ్యాంబ్లింగ్ , మద్యపానం తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే తీవ్రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపరాదు



వేంపల్లె, మేజర్‌న్యూస్: కుష్టు వ్యాధిగ్రస్తులపై ఎవరూ వివక్ష చూపరాదని వైద్యురాలు లక్ష్మి ప్రియ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అలిరెడ్డిపల్లె గ్రామంలో చర్మ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చర్మ వ్యాధులపై ఫిబ్రవరి 13వ తేది వరకు ఆయా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కుష్టు వ్యాధి అనేది సాధారణమైన వ్యాధి అన్నారు. మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వ్యాపిస్తుందని చెప్పారు. కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స చేయిస్తే అంగవైకల్యం నివారించవచ్చు అన్నారు. కుష్టు వ్యాధి నివారణకు 6 నెలల నుండి 12 నెలలు వరకు పడుతుందని చెప్పారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ వున్నిసా బేగం మాట్లాడుతూ వ్యాధి సోకితే చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం ఉబ్బెత్తుగా బత్తాయి తొక్కగా వుంటుందని చెప్పారు. చెవులపై, విపుపై, ఎదపై బొడిపెలు, కను బొమ్మలు, కను రెప్పల వెంట్రుకలు రాలి పోవడం, ముక్కు దిబ్బడ, ముక్కు నుండి రక్తం కారడం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు వుండడం, అరచేతులు, అరికాళ్ళు స్పర్శ కోల్పోవడం లాంటివి ఉంటాయాని చెప్పారు. అలాగే చల్లటి వస్తువులు, వేడి వస్తువులు గుర్తించ లేక పోవడంతో పాటు కాళ్ళకు చెప్పులు జారిపోవడం జరుగుతాయని చెప్పారు. అంగవైకల్యం కూడ రావచ్చు అన్నారు. వ్యాధి గ్రస్తులకు కుటుంబంలో, సమాజంలో చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు బాల కృష్ణారెడ్డి ,పంచాయతీ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, నీటి సంఘం సభ్యుడు పీరు సాహెబ్, సిహెచ్ఓ వెంకట రత్నం, మమత, సూపర్ వైజర్ లు వెంకట లక్ష్మీ, అంకయ్య, ఎఎన్ఎం విజయ కుమారి, ఆశాలు పాల్గొన్నారు.

# అతి వేగం ప్రమాదకరం

**రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి పాటించాలి - మద్యం సేవించి వాహనాలు నడుపుట నేరం**

**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్**





పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: 36వ జాతీయ రహదారి భద్రత ఉత్సవాల సందర్భంగా పులివెందులలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ టూ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడాలని, వాహనదారులు వారి వాహనాలకు సంబంధించిన రికార్డులు దగ్గర ఉంచుకోవాలని, ట్రాఫిక్ ఏమనిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చునని కాలేజీ విద్యార్థులకు సూచనలు సలహాలు అందిస్తూ అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ హాజీవలి, లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్, విద్యార్థులు, మోటార్ వెహికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంపొందించుకోవాలి

**ఏపీజీబీ మేనేజర్ చంద్రశేఖర్**




మైదుకూరు, మేజర్‌న్యూస్:ఆర్థిక అక్షరాస్యత పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని జి.వి సత్రం ఏపీజీబీ బ్రాంచ్ మేనేజర్ ఎన్. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు .స్థానిక జడ్పీ హైస్కూల్లో రిజర్వ్ బ్యాంకు వారి సౌజన్యంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవల ప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హైస్కూల్ హెడ్మాస్టర్ ఎన్.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, తోటి మిత్రులకు తెలియజేయాలని సూచించారు. రిటైర్డ్ ఏపీజీబీ మేనేజర్ కృష్ణారెడ్డి సైబర్ క్రైమ్స్, బ్యాంకు లావాదేవీల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఎస్.రూరల్ మీడియా కళాజాత బృందం కళా ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉదయ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మన కడప స్వచ్ఛ కడపలో పాల్గొన్న కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప సిటీ, మేజర్‌న్యూస్: మన కడప - స్వచ్ఛ కడప కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం కడప నగరం 40వ డివిజన్ బిల్టప్ సర్కిల్ దగ్గర గల అంబా భవాని గుడి వద్ద నుండి డివిజన్ పర్యటనను ప్రారంభించిన ప్రభుత్వ విప్ , కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని వీధులు తిరుగుతూ శానిటేషన్ సమస్యలు, మురుగు కాలువల నిర్వహణ, చెత్తతో నిండిపోయిన కాలువలను పరిశీలించి, కొన్ని కాలువలను వెంటనే శుభ్రం చేయించారు.. పెద్ద కాలువలలో పేరుకుపోయిన వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు కూడా చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా, చెత్త వాహనాలకు అందించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలకు అంటు రోగాలు రావని ఆమె తెలిపారు. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ డబ్బాలు చెత్త కాలువలలో వేయకూడదని డివిజన్ ప్రజలకు ఆయన సూచించారు. మున్సిపల్ సిబ్బంది సచివాలయం శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ డివిజన్లో పర్యటించి ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆమె అధికారులను సూచించారు. ఈ పర్యటన కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది సచివాలయం వార్డు సిబ్బంది తోపాటు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవత సేవకు నూతన బాడీ ఫ్రీజర్ సమర్పణ




వేంపల్లి, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి మాత ఆత్మార్పణ సందర్భంగా, మానవత స్వచ్ఛంద సేవ సంస్థ, వేంపల్లి ఆధ్వర్యంలో సమాజ సేవలో మరో చిరస్మరణీయమైన అడుగు వేయబడింది. శ్రీ వాసవి మాత ఆశీస్సులతో, కీర్తిశేషులు కొప్పరపు నరసింహులు గారి జ్ఞాపకార్థంగా, వారి మేనల్లుడు శ్రీ మేడా వెంకట వీర బ్రహ్మము గారు, ధర్మపత్ని శ్రీమతి నాగరత్నమ్మ గారు మరియు వారి కుటుంబ సభ్యులు (ప్రొద్దుటూరు) బాడీ ఫ్రీజర్ ను సమర్పించి. ప్రత్యేక ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మేడా వెంకట వీర బ్రహ్మము గారు రిబ్బన్ కట్ చేసి, ఈ సేవా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, సమాజంలో కొన్ని ప్రాంతాల్లో శవసంస్కారాలకు నిరాకరిస్తున్న అమానుష దురాచారం కొనసాగుతోందని, దీనిని నిర్మూలించేందుకు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. హిందూ సాంప్రదాయంలో శవాన్ని శివంగా భావించి గౌరవించాల్సిన అవసరం ఉందని, మహాదేవుడు స్మశాన వాసిగా ఉన్నతమైన సందేశాన్ని అందించినట్లు గుర్తుచేశారు. ప్రతి మనిషి మరణానంతరం గౌరవం పొందాలని, అందుకు అవసరమైన సహాయం అందించాలనే కర్తవ్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ శ్రీ బి. చక్రపాణి రెడ్డి గారు, కార్యవర్గ సభ్యులు. డైరెక్టర్ బోర్డు సభ్యులు, అడ్వైజరీ బోర్డు సభ్యులు, మానవత కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.బి.శ్రీనివాసులు, ఆర్టీవో బి.వి.ప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హిజావలి, డాక్టర్.సి.బాల నారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్. యు. శ్రీనిత ఎన్.శ్రీనివాసులు రెడ్డి,డాక్టర్.కె.విజయలక్ష్మి పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ అధిక వేగం నివారించి వేగ పరిమితులు పాటించాలని,డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని తెలియజేశారు. ఆర్టీవో బివి ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డుకు కుడివైపున నడవాలి, దాటేటప్పుడు జాగ్రత్త వహించాలి,ఒక వెహికల్‌లో ఎక్కువ మంది ప్రయాణించకూడదు, లైసెన్స్ ఎలా తీసుకోవాలి వివరించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హిజావలి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు ప్రపంచవ్యాప్తంగా జరిగి అపారమైన ప్రాణం ధన నష్టాన్ని కలిగిస్తున్నాయి, కనబడని రోడ్డు మలుపులు దాటేటప్పుడు ఎక్కువ జాగ్రత్త వహించాలి,ఫుట్పాత్ మీద నడవాలి,టూ వీలర్స్ పై ఇద్దరి కంటే ఎక్కువ ప్రయాణించకూడదు, సిగ్నల్స్ పాటించాలి,నో పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేయరాదు, వాహనం యందు ఎక్కువ శబ్దంతో టేప్ రికార్డ్ ఉపయోగించకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# భూ కబ్జాలను నిలిపేయాలి నిరుపేదలను ఆదుకోవాలి : సిపిఎం



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం శంకవరం రెవెన్యూ పాలెం సర్వేనెంబర్27/06 గల భూమిలో గత 15 సంవత్సరాల నుండి పేదలు చింతలపల్లె చెరువులో భూమిని చింతరపల్లి పిడుగుపల్లె ముద్దం వారి పల్లి కట్టి కిందపల్లె బలిజిపల్లి పేదలు చెట్లు నరికి డోజర్లతో దున్ని సదును చేసుకొని సాగులో ఉన్న పేదలకు సబ్ డివిజన్ చేసి పటాలు పాసుబుక్కులు ఇవ్వాలని ఎన్నిసార్లుగా ఎమ్మార్వో ఆఫీసులో అర్జీల ద్వారా తెలిపినా ఫలితం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి సగిలి గురయ్యా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 16/12/24 లింగారెడ్డి పల్లె సచివాలయం యందు రెవిన్యూ సదస్సులో ఆర్డీవోకు అర్జీ ఇచ్చి పేదల బాధలు తెలిపారు. స్పందించి విఆర్ఓతో ఎమ్మార్వోతో మాట్లాడి త్వరలో మీకు న్యాయం చేస్తామన్నారు. కానీ ఇంతవరకు రెవిన్యూ ఆఫీసు నుండి ఏ సమాచారం లేదని అదే సర్వే నెంబర్లు పెద్దలు అధికార పార్టీ నాయకులు అసైన్ కమిటీ జరపకుండానే వందల ఎకరాలు కబ్జా చేసి సాగు చేస్తుంటే ఏ అధికారులు కూడా పట్టి పట్టనట్టుగా వివరిస్తున్నారు రెవిన్యూ డిపార్ట్మెంట్ కండ్లకు కాశికట్టుకొని చూస్తూ ఉండడం తప్ప అటువంటి వారిపైన ఎలాంటి చర్యలు లేవువ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అక్కడ జరిగే భూకబ్జాలను నిలిపివేయాలి భూమిలో అ నిరుపేదలను గుర్తించి వెంటనే సాగులో ఉన్న వారికి పటాలు పాసుబుక్కులు ఇవ్వాలి భూకబ్జాలో పాల్పడుతున్నటువంటి భూములన భూమిలేని నిరుపేదలను గుర్తించి వారికి భూమి పంచి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండు చేస్తూ పేదలకు న్యాయం జరగకపోతే ఉద్యమాలతో అంచే లంచల్లెగా ఉద్యమాలు చేస్తామని వారు అన్నారు.

# జాతీయస్థాయి టైక్వాండోలో పోరుమామిళ్ల క్రీడాకారుల ప్రతిభ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: హైదరాబాద్ కోట్ల విజయ భాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియం నందు జనవరి 28.29.30వ తేదీలలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్షిప్ పోటీలలో పొరుమామిళ్ళ కు చెందిన బి.సాయి ప్రీతి సీనియర్స్ విభాగంలో రజత పతకం, యస్. అబ్దుల్ అజీజ్ కాడేట్ విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా టైక్వాండో ఇండియా ప్రెసిడెంట్ ఫైరోజ్ అహ్మద్, ఇండియా సెక్రెటరీ ప్రభాస్ శర్మ, ఇండియా ట్రెజర్ అచ్యుత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ టైక్వాండో సెక్రెటరీ వేణుగోపాలరావు లు పాల్గొన్నట్లు తెలిపారు. క్రీడాకారులకు కడప జిల్లా అధ్యక్షులు శివశంకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల కోచ్ లు ఉస్మాన్, ఆంజనేయులు, మరియు గోవర్ధన్ పాల్గొన్నారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

# పలు వార్డు పనులను పరిశీలించిన టిడిపి నాయకులు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీలోని 6 నుంచి 15 వార్డులోని రోడ్లు, డ్రైనేజీలు వీధి లైట్లను పరిశీలించారు. ఈ పనులను మైదుకూరు టిడిపి అధ్యక్షులు దాసరి బాబు, ఏ.పి. రవీంద్ర, దనపాల జగన్, మున్సిపాలిటీ కమీషనర్, సంబంధిత వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు మున్సిపాలిటీ అధికారులు. తదితరులు పరిశీలించారు.

# ఉత్తమ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలి

## మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి





వేంపల్లె, మేజర్‌న్యూస్ : ఉత్తమ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన మేడా వెంకట వీరబ్రహ్మం మానవత సంస్థకు బాడీ ఫ్రీజర్ ని విరాళంగా అందజేశారు. శుక్రవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో మానవత కుటుంబ సభ్యుల మధ్య బాడీ ఫ్రీజర్ ని ప్రారంభించారు. అనంతరం ఛైర్మన్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మానవత ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే స్పందించి దాత వీరబ్రహ్మం తన మేనమామ కె.నరసింహులు జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ ని అందజేసినట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని, సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, ఉపాధ్యక్షుడు యోగేశ్వరబాబు, కుటుంబ సభ్యులు చల్లా బాలాజీ, రంగారెడ్డి, రంగయ్య, రాజారాం, మధు, అరుణ్, గంగయ్య, గోపి, సుభాష్, సురేంద్ర, చెంద్రాయుడు, రామాంజనేయరెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ రాత్రి పూట దోమ తెరలు వాడాలని కడప మలేరియ సబ్ యూనిట్ ఆఫీసర్ నాగలక్ష్మి రెడ్డి అన్నారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా అయన మాచనూరు గ్రామంలో పర్యటించారు. నీరు నిలువ వున్న ప్రదేశాలలో దోమ లార్వాని నిర్మూలన చేసే ఆయిల్ బాల్స్‌ని వదిలారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరి శుభ్రం గా ఉంచుకోవాలన్నారు. వారానికి ఒకసారి ఇళ్ల లోని తోట్లు, కుండలు, శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుబ్బనరసయ్య, వెంకట సుబ్బయ్య, సీహెచ్ ఓ. సరోజ, ఏయన్‌యమ్ సంధ్య, ఆశ కార్యకర్తలు శకుంతల, లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

# బి.కోడూరు విద్యుత్ శాఖ ఏఈగా చిన్నయ్య



బి కోడూర్, మేజర్‌న్యూస్. బి.కోడూరు మండల విద్యుత్ శాఖ ఏఈగా చిన్నయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన బద్వేల్ ఏఈగా విధులు నిర్వహిస్తుండగా బదిలీలో భాగంగా బి. కోడూరు మండలం విద్యుత్ శాఖ ఏఈ చిన్నయ్య ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని విద్యుత్తుకు సంబంధించిన ఎలాంటి సమస్యలు వచ్చిన నా దృష్టికి తెచ్చిన యెడల సత్వరమే సిబ్బంది సహకారంతో పరిష్కరి స్తానని అదేవిధంగా మండల పరిధిలో రైతుల కు వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ వల్ల సమస్యలు ఉంటే నిర్భయంగా నన్ను సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు. అంతేకాకుండా మండల పరిధిలో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ అందించే విధంగా నా పరిధిలోని సిబ్బంది అన్నివేళలా సహకరిస్తారని ఆయన తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన చిన్నయను బద్వేల్ , పోరుమామిళ్లఏడి లు అదేవిధంగా బద్వేల్ గోపవరం బి.కోడూరు విద్యుత్ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చి ఆయనను ఘనంగా సన్మానించారు.

# రైతు సేవ కేంద్రంలో అందుబాటులో యూరియా



లింగాలమేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని వెలిదండ్ల రైతు సేవ కేంద్రం పరిధిలో 400 బస్తాలు యూరియా అందుబాటులో ఉన్నాయని వి.ఏ.ఏ హుస్సేన్ తెలిపారు. హుస్సేన్ మాట్లాడుతూ అరటి మొదలగు పంటలకు సాగు చేస్తున్న రైతులకు వెలిదండ్ల రైతు సేవ కేంద్రం పరిధిలో ఎక్కువ మోతాదులో యూరియా ఉన్నదని అన్ని గ్రామ రైతులు యూరియా సద్వినియోగం చేసుకోవాలని హుస్సేన్ రైతులకు తెలియజేశారు.

# అప్పారావుపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం


## పశువైద్యాధికారి డాక్టర్ ఎం శివజ్యోతి




కమలాపురం, మేజర్‌న్యూస్: పశువైద్య శిబిరాలతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని పెద్ద చెప్పలి పశువైద్యశాల డాక్టర్ శివ జ్యోతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీలో అప్పారావుపల్లి గ్రామం నందు, నిర్వహించిన పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది. ఈ కార్యక్రమం నందు, నిర్వహించిన లేక దూడల సంరక్షణ గురించి, శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ శిబిరం నందు 56 సాధారణ చికిత్సలు, 14 గర్భ సంబంధ చికిత్సలు, 9 చూడి నిర్ధారణ పరీక్షలు, 39 లేగదూడలకు 27 గేదెలకు, 73 జీవాలకు నట్టల నివారణ మందులు త్రాపించడం జరి గినది. పాడి రైతు సోదరులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం శివజ్యోతి, రుక్సాన, ఎల్ఎస్ఏ, దుర్గ ప్రసాద్, ఏహెచ్ఏలు, కీర్తన, సుధాకర్, మౌనిక, సుబ్బరాయుడు (గోపాల్ మిత్ర) పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు సంజీవప్ప సేవలు మరువలేనివి

## ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలందించిన ఆలూరు సంజీవప్ప సేవలు ఎప్పటికీ మరువలేనివని ముద్దనూరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు సంజీవప్ప ముద్దనూరు మండలంలోని వెనకలపాడు గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలను నిర్వహిస్తూ పదవి విరమణ చెందిన సందర్భంగా పెనికలపాడు గ్రామంలో శుక్రవారం పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి తో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితర ప్రముఖులు హాజరై ఉపాధ్యాయుడు సంజీవప్ప చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సభలో ముద్దనూరు మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సంజీవప్ప విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుడు సంజీవప్పను సతి సమేతంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సంజీవప్ప మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిసిఎం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సాంబశివారెడ్డి, సిఆర్‌పి తిరుపతయ్యలతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది.

# రామకృష్ణారెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : శుక్రవారం పదవీ విరమణ చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు ఎస్టియు రాష్ట్ర కళావేదిక కో కన్వీనర్ ముత్తుముల రామకృష్ణారెడ్డి నీ పోరుమామిళ్ల మండలం వెంకటాపురం కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగినది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామేశ్వరం పాఠశాల ఉపాధ్యాయులు యస్. సదాలక్ష్మి అధ్యక్షతన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ఉపాధ్యాయులు మరియు ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు కె.పుల్లయ్య మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి ఏ పాఠశాలలో పని చేసిన ఆ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పాటు అందించడమే కాక పాఠశాలలకు సొంత నిధులు దాదాపు 10 లక్షల రూపాయలు వెచ్చించారన్నారు. ఏ పాఠశాలలో పనిచేసిన తన ప్రత్యేకతను చాటుకొని జిల్లా రాష్ట్రస్థాయిలో అధికారుల మన్ననలు పొంది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు జాతీయస్థాయి అవార్డులు పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి డి. కాశయ్య మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి ఎంతోమందికి ఆదర్శనీయులని ఈరోజు రిటైర్డ్ అవుతున్నా గత నెల నుంచి ఒక లక్ష రూపాయలు ఖర్చుపెట్టి రామేశ్వరం ప్రాథమిక పాఠశాలలో రంగురంగులతో పచ్చని మొక్కలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ముత్తుముల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మనిషై పుట్టాక మనకోసం( విద్యార్థులు) కూడా జీవించాలనుకోవడం కోసమే నా ప్రయత్నం అన్నారు. ఎస్టియు రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు బి బాలరాజు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు తన శక్తి మేర సహాయ సహకారాలు అందించడమే కాక ఎస్ఎస్సి ద్వారా ఎన్నో పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేసినటువంటి రామకృష్ణారెడ్డి కి అభినందనీయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కె. విజయభాస్కర్ రెడ్డి, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సెబాస్టియన్, సిహెచ్. సత్యనారాయణ, సంజీవ్ కుమార్, వెంకట్రామిరెడ్డి, జయలక్ష్మి, కె. జె. ప్రవీణ్, యమ్. సి. గురయ్య, వేణు, సిఆర్పి రోజులీన మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

### పట్టు వస్త్రాలు సమర్పించిన తెదేపా మండల అధ్యక్షులు చెన్ను పల్లె సుబ్బారెడ్డి, కానాల మల్లికార్జున్ రెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం నిర్వహించారు. సుప్రభాత సేవలతో ప్రారంభమై తెల్లవారుజామున మూలవిరాట్ అమ్మవారి విగ్రహానికి పంచామృతాభిషేకం తదుపరి ఆర్యవైశ్య మహిళలచే 102 కలశములతో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం, ఈశ్వరి మహాదేవి గుడి ఆవరణ చుట్టు ప్రదక్షణ చేసి అనంతరం మండపానికి చేరుకుని శ్రీ మహాగణపతి పూజ రక్షాబంధనం సోడసోపోచారమహాన్యాస పూజ కార్యక్రమాలు రుద్రాభిషేకం పూజా నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి దంపతులు మరియు సంఘం సభ్యులు కలిసి చండి మహా హెూమం కార్యక్రమాలు నిర్వహించారు లోక శాంతి కొరకు 102 గోత్రములు కలిగిన వైశ్య కుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరికి భక్తిశ్రద్ధలతో మాఘ శుద్ధ విదియ రోజు ఆత్మార్పణ పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ దేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి యువ నాయకులు కానాల మల్లికార్జున్ రెడ్డి చేతులు మీదుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వారిని శాలువా పూలమాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో తమ కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరుని మనసున స్మరించుకుంటూ గుండ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వెల్లటూరు సాంబశివారెడ్డి మేకల సుధాకర్ ,పుటాల శివ, రామాంజనేయులు,గంగయ్య,శ్రీను, మస్తాన్,తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి శాల యువజన సంఘం అధ్యక్షుడు యాదాల వెంకటసుబ్బయ్య, మాజీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సుంకు సురేష్ ,మాజీ అధ్యక్షుడు కుమారుడు దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేంద్ర, బింగి సురేంద్ర, పబ్బతి నాగేశ్వరరావు, పత్తి సురేష్, మాకం సుధాకర్, కొలిశెట్టి భద్రయ్య , రాజా,ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హజ్ హౌస్ నెపంతో మైనార్టీల పై కపట ప్రేమ



చెన్నూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వానికి మైనారిటీల పై కపట ప్రేమ చూపుతుందని వైసీపీ మైనారిటీ నాయకులు అన్వర్ బాషా,ఉప సర్పంచ్ జుమన్ లు ఆరోపించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్, కమలాపురం శాసనసభ సభ్యులు పుత్తా చైతన్య రెడ్డి లు చెన్నూరు వద్ద ఉన్న హజ్ హౌస్ ను పరిశీలించడం జరిగిందని అయితే హజ్ హౌస్ ముసుగులో మైనార్టీల గురించి వైసీపీ ప్రభుత్వం గురించి విమర్శించడం సిగ్గుచేటన్నారు.ఎన్నికల్లో మైనారిటీల ఓట్ల కోసం హడావుడిగా చెరువును తలపిస్తున్న చోట హజ్ హౌస్ నిర్మాణం చేపట్టారని మోకాళ్ళ లోతు నీరు నిలిచి ఉండే చోట నిర్మాణం చేసి ఎందుకు పనికి రాకుండా చేసింది మీరు అన్నారు.ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఉన్నచోట హజ్ హౌస్ కడతారని ఆ విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మైనార్టీ పక్షపాతి కాబట్టి వక్ఫ్ బిల్లును వ్యతిరేకించారన్నారు.వక్ఫ్ బిల్లుకు మీరు మీ పార్టీ మద్దతు పలకడంతో వక్ఫ్ బిల్లు ఆమోదం పొంది మైనార్టీలకు తీవ్ర నష్టం జరుగుతుందని నేడు ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా ఉన్న మీకు నిజంగా మైనార్టీలపై ప్రేమ ఉంటే మైనార్టీలకు తీవ్ర నష్టం కలిగించే వక్ఫ్ బిల్లు గురించి మీడియా ముందుకు వచ్చి వ్యతిరేకంగా మాట్లాడాలన్నారు.రెడ్ బుక్కు రాజ్యాంగం తక్షణం అమలు చేసే మీరు 8 నెలల మీ పాలనలో హజ్ హౌస్ ను తక్షణం వాడుకలోకి తీసుకురావచ్చు కదా అన్నారు.కల్లబొల్లి మాటలు ఆపి అభివృద్ధిపై శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ రబ్,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత

### ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి




చాపాడు, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత అని ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం చాపాడు సిబిఐటి కళాశాలలో యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇన్స్పెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ నేడు సమాజంలో యువతి యువకులు మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు.తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను బుగ్గిపాలు చేస్తున్నారని, మాదక ద్రవ్యాల వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతు సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. నేడు సంఘంలో పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాలపడుతు, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. దేశంలో ఎక్కడైనా రాష్ట్రాల అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువత కీలకమని, అందుకోసం ఎవరు డ్రగ్స్ జోలికి వెళ్లకూడదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హెూం మంత్రి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో ఉన్నారని, మనమందరం సమష్టిగా వాటిని రూపుమాపే విధంగా ముందుకెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు తమ కళాశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా కూడా ఉంచుతామన్నారు.పోలీసు యంత్రాంగం గంజాయి ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కేసులో విచారణ జరిపి ఎవరు వీటికి కారకులో అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎస్సై చిన్న పెద్దయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజాన్ని కాపాడాల్సిన యువతి యువకులు డ్రగ్స్ అలవాటును వీడి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు నో చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐటీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి,అధ్యాపకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, మేజర్‌న్యూస్: : జిల్లాలోని పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని లా ఆఫీసర్స్,రెవెన్యూ అధికారుల ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో పెండింగ్ కేసులపై లా ఆఫీసర్స్ తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,లా ఆఫీసర్స్,ఆర్డీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.తాహసిల్దార్ల స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసుల వెంటనే సమీక్ష చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. కేసులకు సంబంధించి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా లా ఆఫీసర్స్ తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు.ప్రతినెల చివరి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కడప ప్రభుత్వ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ పవన్ కుమార్ రెడ్డి, బద్వేల్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ సూర్యనారాయణ రెడ్డి, మైదుకూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ నరసింహా శర్మ, బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాతాకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: నగరంలోని శ్రీ వాసవి మాతాకు పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి సమర్పించారు. శుక్రవారం అమ్మవారి శాలలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం అమ్మవారు ( అగ్ని ప్రవేశం) సందర్భంగా కూటమి రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండగగా ప్రకటించడంతో ఆర్యవైశ్యులు ఆహ్వానం మేరకు కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి శ్రీ వాసవి మాతాకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వాసవి మాతాకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా, కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు(రూరల్) మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు కృష్ణ జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా బాపట్ల నియోజకవర్గానికి కడప జిల్లా కుడా చైర్మన్, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డిని ఎంపిక చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ తనపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని ఇవ్వడం పూర్వజన్మ సుకృతమని తాను జీవించి ఉన్నంతకాలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జీవితాంతం రుణపడి ఉంటానని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి విలేకరులకు తెలిపారు. అనతి కాలంలోనే తనపై ఇంత నమ్మకం ఉంచిన బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైల్వే జిఎం ను కలిసిన గుంతకల్ రైల్వే డిఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : ద తిరుపతి జిల్లా రేణిగుంట రైల్వే స్టేషన్‌లో శుక్రవారం రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను గుంతకల్ రైల్వే డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి రైల్వే సమస్యల పై వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జనరల్ మేనేజర్ కు ఇచ్చిన వినతిపత్రంలో రాజంపేట పార్లమెంట్ పరిధిలో కరోనాకు ముందు నిలుపుతున్న రైళ్లను ఎదవిధిగా నిలపాలని, కడప, రాజంపేట గుంతకల్ నుంచి కుంభమేళా కు ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా ముఖ ద్వారం అర్చ్ ఎర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## వైఎస్ఆర్సిపి పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : ఇటీవలే అనారోగ్య కారణంగా వెంకట రమణ ఆసుపత్రి నందు చేరిన వైఎస్ఆర్సిపి పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్ ను ఈరోజు ఉదయం పరామర్శించి అనంతరం అదే ఆసుపత్రి నందు చికిత్స తీసుకుంటున్న పుల్లంపేట మండలంకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు యానాధయ్య సతీమణిని ఇరువురిని పరామర్శించిన వారికి అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకుని మరింత మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రెసిడెంట్ శివారెడ్డి, కొరముట్ల పునీత్ రాయ్ పాల్గొన్నారు.



## ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– పుట్టినరోజు వేళ ప్రశంసలు కురిపించిన ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమం,నియోజకవర్గం అభివృద్ధికి మదన పల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా బాటలు వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం ఎమ్మెల్యే జహా పుట్టినరోజుని పురస్కరించుకుని ముం దుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద ర్భంగా శుక్రవారం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనను అంతమందించేందుకు టిడిపి,జనసేన,బిజెపి పార్టీలు 2024లో కూటమిగా బరిలోకి దిగాయని,ఈ నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గం టికెట్ మైనార్టీ కోటా కింద షాజహాన్ బాషాకి కేటాయించడం జరిగిందన్నారు. టికెట్ ఆయనకు కేటాయించిగానే సగం విజయం ఖాయమైందన్నారు.గతంలో ఒక పర్యాయం ఆయన ఎమ్మెల్యేగా పనిచేయడం,నియోజకవర్గ ప్రజలతో ఉన్న అనుబంధం జహాకు సానుకూలంగా మారా యన్నారు.ఎమ్మెల్యేగా రెండో పర్యాయం విజయం సాధించి మదనపల్లి చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించారని కొనియాడారు.ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం నిరంతరం ప్రజలతో మమేక మవుతూ వారి సమస్యలను పరిష్కరిం చడంతో పాటు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.మదనపల్లి పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న తీరు అమోఘమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,రాష్ట్ర మంత్రుల దృష్టికి మదనపల్లి అభివృద్ధి కార్యాచరణని తీసుకెళ్లి తగినన్ని నిధులు మంజూరు చేయించడంలో సఫలీకృతులవు తున్నార న్నారు.మున్ముందుఆయనసారథ్యంలో నియోజక వర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.అదేవిధంగానేడు9 గంటలకు నిమ్మన పల్లి సర్కిల్ నందు జరుగబోవు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనిటిడిపి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## హంద్రీ-నీవాకు సమాంతర కాలువను తీసుకురావాలి

– సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పూర్తిచేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలి – సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు డిమాండ్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మదనపల్లి నియో జకవర్గ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సంతగేటు వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ నందు సిపిఐ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల అభివృద్ధికి కీలక ప్రాజెక్టుగా ఉన్న హంద్రీ–నీవా సృజన స్రవంతి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని,హంద్రీ–నీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులు నీటికి పెంచి,హంద్రీ–నీవా కాలవకు సమాంతర కాలువ తీసుకొని రావాలని,మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిం చబోతున్నామని తెలిపారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివలు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలు పూర్తవుతున్న అధికారంలోకి వచ్చిన ఏ ఒక్క ప్రభుత్వం కూడా హంద్రీనీవా పనులు పూర్తి చేయలేదని,మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చడానికి నిర్మించిన చిప్పిలి సమ్మర్ స్టోరేజీకు 15 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తయి మదనపల్లి ప్రజలకు తాగునీరు అందించవచ్చునన్నారు.కానీ పాలకవర్గాలకు ప్రజల పైన ఎలాంటి చిత్తశుద్ధి లేదని కేవలం ఎన్నికల సందర్భంగా వాగ్దానాలు చేస్తున్నారే తప్ప ఏ ఒక్క హామీ కూడా కార్యరూపం దాల్చలేదని,అందుకు నిరసనగా ఫిబ్రవరి 3వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా చేయబోతున్నామన్నారు.ఈ ధర్నా కార్యక్రమానికి రైతులు పట్టణ ప్రజలు,విద్యార్థులు యువకులు పెద్దఎత్తున పాల్గొని ఈ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి, కార్యవర్గ సభ్యులు మాధవ్,రెడ్డి,తిరుమల మరియు గజేంద్రలు పాల్గొన్నారు.

## తల్లికి వందనం విజ్ డమ్ స్కూల్‌లో మధురమైన అనుభూతి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు విజ్ డమ్ స్కూల్‌లో తల్లికి వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహణ రైల్వేకోడూరు, కొత్త బజార్: విజ్ డమ్ సెంట్రల్ స్కూల్‌లో శుక్రవారం నాడు తల్లికి వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి విజ్ డమ్ విద్యాసంస్థల ఛైర్మెన్ డా.టి. ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరై తల్లికి వందనం యొక్క ప్రాముఖ్యతను వివరిం చారు. తల్లి విశిష్టతను గుర్తించి, నూతన విద్యార్థులకు అక్షరారంభం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు తమ తల్లుల కాళ్ళు కడిగి, పూజించి తల్లి ప్రేమకు గుర్తుగా నివాళులు అర్పించారు. తల్లుల కృషిని గుర్తించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లులకు డా. ప్రదీప్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్ డమ్ విద్యాసంస్థల ఛైర్మెన్ డా.టి. ప్రదీప్ , అడ్మిన్ డైరెక్టర్ టి. మదన్‌మోహన్ , ప్రిన్సిపాల్ టి. ప్రియాంక , అకడమిక్ ఇన్చార్జి పి. ముఖేష్ , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విజ్ డమ్ సెంట్రల్ స్కూల్ తల్లి ప్రేమను గౌరవించడం మరియు విద్యార్థులలో సాంప్రదాయ విలువలను పెంపొందించడంలో ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తల్లి ప్రేమను అర్థం చేసుకోవడమే కాకుండా, వారిలో సానుకూల మార్పులను తీసుకురావడానికి దోహదపడిందివి స్కూల్ యాజమాన్యం వారు తెలిపారు.



## గరుడా లాడ్జి ప్రారంభోత్సవం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ వేదిక పరిసర ప్రాంతం జాతీయ రహదారి పక్కన శు క్రవారం ఉదయం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు గరుడ లాడ్జిని లాంఛనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరు కావడంతో నిర్వాహకులు ఆయనకు పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రిబ్బన్ కట్ చేసి గరుడ లాడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి సన్నిధిన మరి ముఖ్యంగా కడప చెన్నై జాతీయ రహదారిపై గరుడ లాడ్జి ఉండడంతో అటు ఆలయానికి వస్తున్న యాత్రికులకు ఇటు దూర ప్రాంతాల నుంచి ఒంటిమిట్ట మార్గం గుండా వాహనాల్లో వెళుతున్న ప్రయాణికుల సౌలభ్యం కొరకు అన్ని వసతులతో కూడిన గరుడ లాడ్జి నిర్వాహకులు ప్రారంభిం చడంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం లాడ్జి నిర్వాహకులు హరి నారాయణ, సురేష్ మాట్లా డుతూ శ్రీ కోదండ రామస్వామి సందర్శనార్థం వస్తున్న భక్తులకు అదేవిధంగా దూర ప్రాంతాల నుంచి ఈ ప్రాంతం గుండా వాహనాల్లో వెళ్తున్న యాత్రికుల ,ప్రయాణికుల వసతి నిమిత్తం పది రూములు కలిగిన గరుడ లాడ్జి ప్రారంభించడం జరిగిందని అందరికీ అనుకూలంగా సౌకర్య వంతంగా అత్యంత రక్షణగా ఈ లాడ్జిని నిర్మించడం జరిగిందన్నారు.24గంటలుభక్తులకు, ప్రయా ణికు లకు లాడ్జి అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోఒంటిమిట్టచెరువు సంఘం అధ్యక్షుడు పాటూరి .గంగిరెడ్డి, మేకపాటి. నందకిషోర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు రుద్రరాజు. భాను ప్రకాష్ రాజు,బాలరాజు.శివరాజు,గుండ్రాతి. మహేశ్వ రయ్య, షేక్. హాఫీజ్, జేబీవుల్ల, షేక్ .కరీముల్లా, ముస్తఫా,కత్తి.చంద్ర, జాకీర్. హుస్సేన్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక అధికారి కృషి చేయాలి

### ఎమ్మెల్యే డా.దాసరి సుధ

**గోపవరం. మేజర్‌న్యూస్ :** ఈ రోజు గోపవరం మండలం నందు జరిగిన మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.దాసరి సుధను ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఆ తర్వాత శాఖల వారీగా అధికారులు తమ శాఖలు పరిధిలో జరుగుతున్న శాఖాపరమైన పనులు గురుంచి వివరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు గురుంచి ఆరా తీశారు. శాఖల వారీగా ప్రజా ఫిర్యాదుల గురుంచి సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కొన్ని ముఖ్యమైన సూచనలు అధికారులకు చేయడం జరిగింది. రాబోవు వేసవి కాలంలో ఎక్కడ కూడా తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉంచి ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రతి ఒక ఉపాధి కార్డు దారుడుకి వంద రోజుల పక్క పని దినాలు పని కల్పించాలని ఉపాధి పథకం అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. రెవిన్యూ సదస్సులో భాగంగా గ్రామాల వారీగా రెవెన్యూ శాఖకు ఎన్ని పిర్యాదులు వచ్చాయి వాటి పరిష్కారం ఎంత వరకు వచ్చింది అని ప్రతి అర్జిదారుడు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ




తరుపున జరుగుతున్న పనులు గురుంచి తెలుసుకొని మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది..ఇతర ముఖ్యమైన శాఖలు గురుంచి ఆయా శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించడం జరిగింది. చివరగా ప్రతి శాఖ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో యం.పి.పి, స్థానిక యం.పి.టి.సి లక్ష్మీదేవి, వివిధ పంచాయతీ సర్పంచులు, యం.పి.టి.సిలు, అన్ని శాఖల అధికారులు,నాయకులు మల్లికార్జున రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, హరికృష్ణరెడ్డి, కుప్పాల శ్రీరాములు ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు

# తరగతుల తరలింపు ప్రభుత్వానికి తగదు

### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలల నుండి 3,4,5 తరగతుల తరలింపు సరైన చర్య కాదని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘమేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన 117 జీవో వలన ప్రాథమిక పాఠశాల వ్యవస్థ నిర్వీర్యం అయిందని చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు 117 జీవో రద్దు కోరుకున్నారని గుర్తు చేశారు. ఆనాడు 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలకు తరలించడానికి వ్యతిరేకించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దు చేసి పాఠశాలల పునర్ నిర్మాణ ప్రక్రియ చేపడుతామని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిందని కాని అధికారులు తీసుకుంటున్న అసంబద్ధమైన నిర్ణయాలతో నేడు మరల గతం కంటే మూడింతలు ఎక్కువగా తరగతుల విలీన ప్రక్రియను చేపట్టడానికి తొందర పడుతున్నారని చెప్పారు. దీనివలన గ్రామీణ ప్రాంతాలలో బేసిక్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థ నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు మరిన్ని పెరగడానికి దోహదం చేసే విధంగా ఉన్నదని చెప్పారు. 7,8 సంవత్సరాల బాలురు, బాలికలు ఉన్న ఊరిలో బడిని వదిలివేసి 3 కిలోమీటర్లు దూరంలోని బడులకు సురక్షితంగా వెళ్ళి రాగలరా ఒక సారి కూటమి ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ఏమైనా ఆపద, ప్రమాదాలకు పిల్లలు లోనైతే అధికారులు బాధ్యత తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. మోడల్ ప్రైమరీ స్కూల్ అనేది 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు మాత్రమే వర్తింప చేయాలని కోరారు. 31 నుండి 60 వరకు విద్యార్థుల సంఖ్య ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మండలానికి ఒక ఉన్నత పాఠశాలలో సమాంతర తెలుగు మాధ్యమాన్ని ప్రవేశ పెట్టాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల సెలవుల వినియోగంపై రాద్ధాంతం తగదని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ పై రెవెన్యూ వారి జోక్యం మంచిది కాదని చెప్పారు. విద్యా శాఖలోని మండల స్థాయిలోని అధికారులు కూడా సమర్థులే అనే విషయాన్ని గుర్తించి పాఠశాలల పునర్నిర్మాణ ప్రక్రియను సమస్యలు లేకుండా ముగించాలని కోరారు.

# వెలిగించండి జ్ఞానదీపాన్ని విజేతలుగా నిలవండి

### ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. వర్లు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : మనిషి మెదడుకు వదివేల కోట్ల కంప్యూటరు శక్తి ఉంది, మీలో నిగూఢంగా ఉన్న శక్తిని తెలుసుకోండి. విశ్వసించండి మీరేం కావాలనుకుంటున్నారో నిర్ణయించుకొని జ్ఞాన దీపాన్ని వెలిగించండి. మీ జీవితాలతోపాటు సమాజంలోని వారికి వెలుగునివ్వండి అని హైదరాబాద్ వర్లూస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సక్సెస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, సాఫ్ట్స్కిల్ ట్రైనర్, పముఖ వ్యక్తిత్వ వికాస నిపుణలు డా. వర్లు అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో మానసిక వికాస ప్రేరణ కార్యక్రమం ఏపీజే అబ్దుల్ కలాం ప్రాంగణంలోని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు దా. వర్లు మాట్లాడుతూ జ్ఞానాన్ని ఉపయోగించుకున్నవారే గొ ప్పవారుగా నిలుస్తారన్నారు. సమాజం గుర్తించి, అభిమానించి గౌరవించాలంటే మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ ప్రకృతి అందరికీ ఒకే మెదడు ఇచ్చిందని వాటి శక్తి తెలయక మనం ఉన్నస్థితిలోనే ఉండిపోతున్నామన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ మేథో సమాజంలో జీవిస్తున్నాం.



గొప్ప ఆలోచనలు చేసి వాటిని కార్యరూపం చేయగల అత్యున్నత శక్తి ఒక్క మనిషికి మాత్రమే ఉందన్నారు విద్యార్థులు శాశ్వత ప్రయోజనాలు, ఉజ్వల భవి వ్యత్తు గురించి అలోచించాలన్నారు. మన విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రయోజనం ఇలాంటి ఉన్నతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డీన్లు, ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



కలసపాడు,మేజర్‌న్యూస్ :కలసపాడు లో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు శుక్రవారం అమ్మవారి "ఆత్మార్పణ దినోత్సవం"వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్ తెలియజేశారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున 5-00 గంటలకు "నగర సంకీర్తన"జరిగింది. ఈ నగర సంకీర్తనలో ఆర్యవైశ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉదయం 10-30 గంటల నుండి గణపతి పూజ, నగరేశ్వర స్వామికి, వాసవి మాతకు అభిషేకాలు, మహా మంగళహారతి, అనంతరము తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం 7-00 లకు ఆర్యవైశ్య మహిళలచే సామూహిక లక్ష కుంకుమార్చన, పూజలు, భజనలు, గుడి ఉత్సవము, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆర్యవైశ్య సంఘం వారిచే హాజరైన భక్తాదులందరికీ అల్పాహారము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో గౌరవాధ్యక్షుడు మలిపెద్దు నాగరాజ, పెద్ద శ్రేష్టి భవనాసి యల్లయ్య, మండల సంఘం అధ్యక్షుడు గొంట్లా రామాంజనేయులు, మహిళా మండలి అధ్యక్షురాలు సత్యవతమ్మ, సెక్రటరీ జాలాది నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను బాదడం లో వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే

### పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

వేంపల్లె, మేజర్‌న్యూస్: అదనపు పన్నులు వేసి,చార్జీలు పెంచి ప్రజలను బాధడం లో వైకాపా,టిడిపి కూటమి దొందూ దొందేనని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా అధికారం లోకి వస్తే చార్జీలు పెంచము,అదనపు పన్నులు వేయం అని జగన్ రెడ్డి,వైకాపా నాయకులు 2019 ఎన్నికల సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు.వైకాపా అధికారంలోకి వచ్చిందన్నారు. వచ్చాక మాట తప్పింది.మడమ తిప్పింది.బాదుడు కార్యక్రమం ప్రారంభించింది.5 ఏళ్ల పాలనలో దాదాపు లక్షా నలభై వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపిందని చెప్పారు . .పెట్రోల్,డీజల్ పై అదనపు వ్యాట్, రోడ్డు సెస్ ద్వారా రు40,000 కోట్లు,3 సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి రు 5243 కోట్లు,8 సార్లు కరెంటు చార్జీలుంపెంచి రు 30000 కోట్లు,ఇసుక ధర పెంచి రు 4200 కోట్లు,ఆస్తి పన్ను పెంపు ద్వారా రు 956 కోట్లు,మద్యం ధర పెంపు ద్వారా రు 34000 కోట్లు,చెత్త పన్ను ద్వారా రు 400 కోట్లు,%ూయ% ద్వారా రు3900 కోట్లు,మీ సేవ రుసుం పెంపు ద్వారా రు 130 కోట్లు,రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా రు 1000 కోట్లు,వాహనాల పన్ను పెంపు ద్వారా రు 1022 కోట్ల అదనపు భారం మోపిందన్నారు. కూటమి అధికారంలోకి వస్తె అదనపు పన్నుల భారం వేయం,చార్జీలు పెంచం ,ఇంకా తగ్గిస్తామని 2024 ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి నేతలు ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. .ప్రజలు నమ్మి ఓట్లు వేశారని చెప్పారు. .కూటమి అధికారంలోకి వచ్చి మాట తప్పి మడమ తిప్పిందని చెప్పారు. బాదుడు కార్యక్రమం ప్రారంభించిందని అన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై రూ 15,485 కోట్ల అదనపు భారం మోపిందని చెప్పారు. కరెంటు బిల్లు ముట్టుకుంటే షాక్ కొడుతోందని అన్నారు. ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెరగబోతున్నాట్లు అన్నారు. గ్రామాలు,పట్టణాలు, నగరాలలో భూముల,నిర్మాణాల విలువ 20 శాతం పెంచబోతన్నారని అన్నారు. .రేకుల షెడ్లు,మట్టి మిద్దెల పై కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని చెప్పారు. త్వరలో పట్టణాలు,నగరాలలో యూజర్ చార్జీలు విదించబోతున్నారు. జిఎస్ టి మీద అదనంగా 1 శాతం వరద సెస్ విధించబోతున్నారని అన్నారు. ఇది ఖచ్చితంగా నమ్మక ద్రోహం అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.



# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణలో యువత భాగసామ్యం కావాలని పెండ్లిమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మధు అన్నారు. రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్-1,4,7 అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ రోడ్డు భద్రత సమాజ భద్రత అన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించాలని, నిర్ణీత స్పీడులో వెళ్లాలని, రహదారుల నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ వైవీయూ సమన్వయకర్త డా. ఎస్.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై యువతకు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తామన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో డా. కె. లలిత మాట్లాడుతూ మహిళలు వాహనాలు నడిపేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో డా.సునిత, ఎంబీఏ విభాగాధిపతి డా. పి.సరిత, డీస్ ఆచార్య వై. సుబ్బరాయుడు, సహ అచార్యులు డాక్టర్ ప్రభాకర్, డా.గంగయ్య, డా. రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు

# గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తుండగా.. మరోవైపు ఒబేరాయ్ సంస్థ ఆతిధ్య సేవల కోసం సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో గండికోట పర్యాటక అభివృద్ధిలో భాగంగా సుప్రసిద్ధ ఒబేరాయ్ హెూటల్ నిర్మాణానికి సంబంధించి.. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జీ, సంబంధిత ప్రాజెక్టు అభివృద్ధి ఏజెన్సీలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"కు అతి చేరువలోనే.. జాతీయ రహదార్లు, రైలు మార్గం, విమానయాన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇన్ని సదుపాయాలతో భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. మరోవైపు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తూ.. అధునాతన, విలాసవంతమైన, ఉల్లాసభరితమైన సదుపాయాలతో.. స్టార్ హెూటళ్ల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటకం, హాస్పిటాలిటీ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఒబేరాయ్ సంస్థ ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందులో భాగంగానే ఆ సంస్థ ప్రతినిధులు, ప్రాజెక్టు కన్సల్టెంట్ ఏజెంట్లతో సమీక్షించడం జరిగిందన్నారు. ఒబేరాయ్ హెూటల్స్ ఏర్పాటులో భాగంగా... ఆ సంస్థ చేపట్టే నిర్మాణాల వివరాలు, మౌలిక సదుపాయాలైన రోడ్లు, హెలిప్యాడ్, రిసార్ట్ భవనాలను నిర్మించనున్నారు. వీటితోపాటు.. పర్యటకంలో ప్రత్యేక ఆకర్షణనిచ్చే వ్యూ పాయిట్స్, వివిధ రకాల క్రీడా ప్రాంగణాలు, జిమ్, స్విమ్మింగ్ ఫూల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే జోన్, ల్యాండ్ స్కెపింగ్, లైటింగ్, సీటింగ్, లాంటి రిజర్వాయర్ లో వాటర్ జెట్టీలు, బోటింగ్ వంటి సదుపాయాల కల్పన కోసం రూపొందించిన ప్రణాళికలను.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒబేరాయ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వివరించారు. అనంతరం సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఒబేరాయ్ హెూటల్ గ్రూప్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఏపీటిడిసి ఎస్.ఈ. ఈశ్వరయ్య, ఎస్టేట్ ఆఫీసర్ రాంప్రసాద్, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఇరిగేషన్ అధికారులు, కన్సల్టెంట్స్ శివ, సాజిద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో ఇచ్చిన దరఖాస్తులను ఎంక్వైరీ చేయాలని సీపీఐ డిమాండ్




కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలో ఇంటి పట్టాలు, సాగు భూమికి అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు,ఇంటి పట్టాలు, రెండు ఎకరాలు సాగు భూమి కోసం ఇచ్చిన దరఖాస్తులను సచవాలయాల సిబ్బంది ద్వారా పరిశీలించి అర్హుల జాబితా తేల్చాలని , భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కలసపాడు మండల కార్యదర్శి సునీల్ , మండల నాయకులు నారాయణ, భాషలు తహసిల్దార్ మధురవాణి గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత నెలలో సిపిఐ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానాన్ని నెరవేర్చాలని, గ్రామీణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, అర్హులైన వారికి సాగు భూమి ఇస్తానని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని అన్ని సచివాలయ కేంద్రాల్లో 300 అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అర్హులైన వారికి ఇంటి పట్టాల కోసం జాబితాను సిద్ధం చేయమని పత్రికా ప్రకటన చేసినప్పటికీ కింది స్థాయిలోని అధికారులు మేమిచ్చిన అప్లికేషన్లు ఎంక్వైరీ చేసి అర్హత కలిగిన వారికి పేర్లు లిస్ట్ ఉన్నత అధికారులకు పంపేందుకు సిద్ధం చేయాలని వారు కోరారు అలాగే ఇంటి స్థలాలు ఇచ్చేటప్పుడు రెవెన్యూ అధికారులు పట్టణానికి అనువుగా ఉండు స్థలాలు కేటాయించాలని కలసపాడుకు చెన్నుపల్లి రోడ్డు, పోరుమామిళ్ల, పుల్లారెడ్డి పల్లె, ముసల్ రెడ్డి పల్లె వెళ్ళు మార్గమధ్యలో ఇంటి పట్టాలిస్తే ప్రజలు అణువుగా ఉంటుందని ఆ విధమైన చర్యలు రెవెన్యూ అధికారులు చేపట్టాలని కోరారు లేని పక్షంలో , రిలే నిరాహార దీక్షలు చేపట్టి పేదవాడికి ఇంటి పట్టా దక్కేంతవరకు పోరాటం చేస్తామని వారు అన్నారు

# మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కమిషనర్ వినతి: సిఐటియు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి కీ స్థానిక మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు నాయకులు అధ్యక్ష కార్యదర్శులు నాగన్న , శేఖర్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆయనతో వివరిస్తూ జమ్మలమడుగు పట్టణంలో మున్సిపల్ కార్మికులు చాలా ఏళ్ల నుంచి సొంత ఇల్లు లేక అద్దె ఇంటిలో జీవిస్తూ కార్మికులుగా పని చేసుకుంటూ వస్తున్నారు. అంతేకాకుండా గతంలో కొన్ని సంవత్సరాల క్రితం మున్సిపల్ కార్మికులకు ఇంటి స్థలాలను మంజూరు చేసింది.ఇప్పుడు కూటమి ఈ ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరుకుంటున్నాం ఇలా మున్సిపల్ కార్మికులకు అందరికీ ఒకే చోట ఇంటి స్థలాలు కేటాయించి మున్సిపల్ కార్మికుల కాలనీగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.కార్మికులకు అందరికీ కాలనీ ఏర్పడితే కార్మికులు చాలా సంతోషిస్తారని తెలిపారు.కావున మీరు మా వినతినీ ప్రభుత్వ పై అధికారులకు తెలియజేసి ఇంటి స్థలాలు మంజూరు అయ్యేలా చేయాలని కోరుతున్నా0. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ కోశాధికారి శివయ్య , కమిటీ సభ్యులు మైకేల్ బాబు ,చెన్నయ్య, బాల చెన్నయ్య, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇంటి స్థలం సాగుభూమి అందించాలి-సిపిఐ



బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో అర్హులైన పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు సాగు భూమిని అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు పేర్కొన్నారు శుక్రవారం స్థానిక సమావేశ కార్యాలయం నందు సిపిఐ మండల అధ్యక్షులు హృదయనాథ్ అధ్యక్షతన సిపిఐ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి మండల వ్యాప్తంగా సిపిఐ కార్యకర్తలు హాజరుకాగా వారిని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు మాట్లాడుతూ మండలంలో ఉన్న అర్హులైన నిరుపేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలము,వ్యవసాయ సాగు భూమిని అందించాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన భూ పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు మండలంలో వందల ఎకరాల భూములు కబ్జాలకు గురవుతున్నాయని వాటిని అరికట్టి మండలంలోని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అందజేయాలని ఆయన తెలిపారు లేనిపక్షంలో ప్రతి పంచాయతీల నుండి పోరాటానికి కార్యకర్తలు కదలిరావాలని ఆయన పిలుపునిచ్చారు ఒక్క పలుగురాళ్ల పల్లెలోనే వందల ఎకరాల భూములు భూ కబ్జాకు గురైన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్యోగ అవకాశాలు కల్పనలో ప్రభుత్వం విఫలమవుతుందని నానాటికి నిరుద్యోగ సమస్య ఎక్కువ అవుతుందని కనుక త్వరతిగతిగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని చేపట్టాలని లేనిపక్షంలో అఖిల భారత యువజన సమైక్య ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడతామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సీనియర్ నాయకులు నారాయణ, పార్టీ నాయకులు ప్రభాకర్, సంపత్ కుమార్, మహేష్, రవి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# గాలి నాణ్యతా ప్రమాణాలను పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప, మేజర్‌న్యూస్: కడప నగరంలో గాలి నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో "నేషనల్ క్లీన్ ఎయిర్" కార్యక్రమం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నగరంలో గాలి నాణ్యత ప్రమాణాలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించి కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి సూచించిన ఆదేశాలను పాటిస్తూ కార్యాచరణ చేపట్టాలన్నారు. నగరంలో రోడ్లకు ఇరుప్రక్కల విస్తృతంగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. గాలిలో ధూళి కణాలు లేకుండా ప్రజలు స్వచ్ఛమైన ప్రాణ వాయువును స్వేచ్ఛగా పీల్చుకునేలా చూడాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనాల రద్దీని అరికడుతూ.. శబ్ద, వాయు కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ ప్రాంతీయ అధికారి సుధ కురబ,ఏ ఈ అనిల్ కుమార్ రెడ్డి, జీఎం డిఐసి చంద్ బాషా, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు, డీఎస్ఓ,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చెన్నకేషవ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కష్టపడి పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుంది

## టిడిపి సీనియర్ నాయకుడు సత్యనారాయణ నాయుడు





**పెనగలూరు మేజర్‌న్యూస్ :** కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్న తెలుగుదేశం పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా రాజంపేట పార్లమెంట్ రైల్వేకోడూరు నియోజకవర్గంలో పార్టీకోసం కష్టపడి వని చేసిన సీనియర్ నేతల్లో పెనగలూరు మండలానికి చెందిన సీనియర్ నాయకుడు మన్నూరు సత్యనారాయణ నాయుడు ఒకరిగా ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పార్లమెంటు స్థానంలో గుర్తింపు సత్యనారాయణ నాయుడు సొంతం ఆశించిన రీతిలో ఫలితం తగ్గలేదు మన్నూరు సత్యనారాయణ వర్గీయులు అధినేత చంద్రబాబు పిలుపు కోసం ఎదురుచూస్తుండడం విశేషం సత్యనారాయణ నాయుడు రాజకీయ ప్రస్థానంలోకి వెళితే 1988లో పెనగలూరు మండలం సందలూరు. ఎలక్షన్లో బలమైన రెడ్డి సామాజిక వర్గం ప్రత్యర్థులు తాకిడి తట్టుకొని టిడిపి పార్టీ ఉనికి చాటారు 1989లో అప్పటి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేయడం తదుపరి పసుపులేటి బ్రహ్మయ్య గెలుపు కోసం యువత అందగా పార్టీ కార్యకలాపాలలో దుర్గా పాల్గొనడు 2001లో పెనగలూరు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా పార్టీ కార్యవర్గ సభ్యులంతా కలిసి ఎన్నుకోవడం ప్రత్యర్థులకు కుచుకోటగా ఉన్న పేర్లకుంట పంచాయతీ గ్రామంలో ప్రత్యర్థులపై ఎంపీటీసీ అభ్యర్థిని నిలబెట్టి గట్టి పోటీ ఇచ్చి 30 ఓట్ల మెజార్టీతో పరాజయం పాలయ్యారు. 2001లో ఈట మార్పురం ఎంపీటీసీ గెలువుకి బాధ్యత తీసుకొని పనిచేశారు రాజంపేట నుండి పెనగలూరు మండలం రైల్వే కోడూరు నియోజకవర్గంలో కలిపిన నాటి నుండి ఎన్నారై కువైట్ కమ్మ సంఘాల సహకారంతో కువైట్ లో సభలు నిర్వహించి 2009లో పేర్లగుంట ఎలక్షన్ లో ప్రత్యర్థుల తాకిడి తట్టుకొని సజావుగా ఎన్నికల సాగించేందుకు కృషి చేశారు 2009 సార్వత్రిక ఎన్నికలలో కీలక పాత్ర పోషించు తెలుగుదేశం పార్టీ నాయకులు సూరే వెంకటసుబ్బారెడ్డి అప్పటి ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్లోకి తీసుకువెళ్తే అదే రోజు సాయంత్రానికి ఓబిలి టిడిపి ప్రచారంలో పాల్గొనే టట్లు తిరిగి పార్టీ వైపు ఆకర్షింపజేసి వెంకట సుబ్బారెడ్డిని తిరిగి పార్టీలోకి తీసుకురావడానికి కృషి చేశారు పార్టీ కార్యకలాపాలలో ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంటూనే భారీ జన నమీకరణతో వివిధ వేషధారణలో పార్టీ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. 2013లో చిట్వేల్ సహకార సంఘం ఎన్నికలలో రెండో వార్డు నుండి పోటీ చేసి తను నిలిపిన అభ్యర్థిని గెలిపించుకున్నారు. 2014 ఎలక్షన్ లో సుబ్బరామయ్య గెలువుడి కృషి చేశారు 2017లో లోకేష్ బాబు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి సహకారంతో జిల్లా రైతు ఉపాధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ నుండి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు 2019లో వంతగాని నరసింహ ప్రసాద్ గెలుపుకి ఎనలేని కృషి కృషి చేశారు 2019 ఎన్నికల తీవ్రంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ రైల్వేకోడూరులో నాయకుల సమన్వయ లోపంతో తెలుగుదేశం పార్టీ వరాజయం పాలయ్యాక 2019లో ఉమ్మడి కడవ జిల్లాకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశంలో రైల్వే కోడూరు నియోజకవర్గం ఓటమి పట్ల కారణాల విశ్లేషణకు కార్యకర్తలు నాయకులతో నిర్వహించిన సమావేశంలో ప్రతివక్షాలు కేసులు పెడుతున్నాయి మీరంతా సిద్ధమే అని అడిగినప్పుడు ప్రాణాలొట్టి పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకి సత్యనారాయణ నాయుడు మాట ఇవ్వడం పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేసి మీలాగా అంకితభావంతో పనిచేసే కార్యకర్తలు ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుంది అన్నారు.

# వాసవికన్యకా పరమేశ్వరి ఆత్మారణ దినోత్సవం వైభవంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ సందర్భముగా వేకువ జామున అమ్మవారికి ఉదయాన్నే సుప్రభాతం ఆ తరువాత అభిషేకాలు అర్చనలు అనంతరం పూజలు హెూమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఆర్యవైశ్య మహిళలు పురుషులు అందరూ వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం జరిగినదని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్ తెలిపారు, అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించి, ఆర్యవైశ్య సమాజము నందు మధ్యాహ్నం అన్న ప్రసాదము (సమారాధన) కామిశెట్టి వీర వెంకట సత్యనారాయణ ఏర్పాటు చేయడమైనది.



# ప్రజలకు అందుబాటులో వ్యవసాయ సేవలు

## రాజుగుంట సచివాలయ వ్యవసాయ అధికారి పనితీరు పై ప్రశంసలు



**చిట్వేలే మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజు గుంట సచివాలయం సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడంతో ప్రజలు సచివాలయం పనితీరుపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా సచివాలయంలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారి శ్రీరామ్ నాయక్ గత సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి రాజు కుంట లో ఉండడం తో రైతులతో ప్రత్యక్షంగా సంబంధాలు అతనికి ఉన్నాయి ఎవరు వచ్చి సచివాలయానికి పిలిచిన వారి పొలం దగ్గరికి వెళ్లి ఫైర్ ను పరిశీలించి వారికి కావలసిన సూచనలు సలహాలు ఇవ్వడం చేస్తుంటాడు ఏ టైంలో ఏ పంటకు ఏఎరువులు వాడాలి ఏ మందులు కొట్టాలి అంటే అక్కడ గ్రామస్తులు కచ్చితంగా ఆ వ్యవసాయ అధికారిని సంప్రదిస్తారు ఎలాంటి ప్రభుత్వ సబ్సిడీలు వచ్చిన తక్షణమే ఆ సమాచారాన్ని వ్యవసాయ శాఖలో ప్రజలకు చేరవేసే ప్రథమ బాధ్యత అతని తీసుకొని కృషి చేస్తాడు అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలను రాజు గుంటకు పిలిపించి రాజుగుంట లో అనేకసార్లు రైతులకు వ్యవసాయం మెలకువలను ప్రజలకు తెలియజేయడంలో ముందంజలో ఉంటాడు రాజుగుంటలో అనేక పంటలు పండించడంలో వ్యవసాయ అధికారి పాత్ర అమోఘం అలాగే మండల స్థాయి అధికారులైన వ్యవసాయ అధికారిని ఆర్టికల్చర్ అధికారిని కూడా అనేకసార్లు రాజు గుంటకు పిలిపించి రాజుగుంటలో రైతులతో మమేకం చేయడం జరిగింది డ్రాగన్ ఫ్రూట్స్ లాంటి పంటలు కూడా రాజుగుంటిలో సాగు చేస్తున్నారు అంటే నిజంగా అక్కడ సచివాలయంలో పనిచేస్తున్న అధికారి పనితనంకూడా ఉందని చెప్పక తప్పదు రాజు గుంటలోని రైతులు అతని సొంత మనిషి లాగా భావిస్తారు



# రహదారి భద్రతపై విశ్వం విద్యార్థులచే అవగాహన కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దగల విశ్వం ఇంజనీరి ంగ్ కళాశాల విద్యార్థులచే రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అర్షద్ అలీ,స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ తిమ్మయ్య మరియు విద్యార్థులు పాల్గొని రోడ్డు మీద పోయే వాహనదారులకు హెల్మెట్ వాడకం, జీబ్రా క్రాసింగ్ లైన్ల ఎలా దాటాలి,సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం తాగి వాహనం నడపడం వలన వచ్చే అనర్థాల గురించి,రోడ్డుకు తగ్గ స్పీడు మెయింటైన్ చేయడం అనే అంశాల మీద పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణా రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలు జరుపుతున్నప్పటికీ, రోడ్ యాక్సి డెంట్లు తగ్గడం లేదని తెలియజేశారు. రోడ్డుపై ప్రతి ఒక్కరూ బాధ్యతగావాహ నాలు నడపాలని తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించాలని సూచించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.